




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 246 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 13 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 246 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 13 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# శాంతియుత సమాజానికి బాటలు వేద్దాం

- ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు
- బుద్ధ జయంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం



పెన్ పవర్ డెస్క్:శాంతియుత సమాజానికి వేద్దామని ముఖ్యమంత్రి బాటలు చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రంగా బుద్ధ పూర్ణిమను జరుపుకుంటున్న వారందరికీ బుద్ధ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం శరణం గచ్ఛామి అన్న బుద్ధ భగవానుడి సూక్తి నుండే తెలుగుదేశం సిద్ధాంతం 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు' వచ్చిందన్నారు. ధర్మ మార్గంలో మనం నడుస్తూ, ఈ సమాజాన్ని నడిపించా లన్న బుద్ధ దేవుని బోధన స్ఫూర్తిని అందుకుందామని సీఎం ట్వీట్ చేశారు.

**కర్ణాటక మాజీ మంత్రికి నివాళి**

కర్ణాటక మాజీ మంత్రి ఎం రఘుపతి 85వ జయంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ మేరకు ట్విట్టర్లో ఒక పోస్ట్ చేశారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన రఘుపతి అంచెలంచెలుగా ఎదిగి ప్రజా క్షేత్రంలో చెరగని ముద్ర వేశారని కొని యాడారు. పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

## మన మహిళల సిందూరం తుడిచివేసిన వారికి బుద్ధి చెప్పడానికే 'ఆపరేషన్ సిందూర్'



- ఢిల్లీలో ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగం
- పహల్గామ్ దాడి, తదనంతర పరిణామాలపై వివరణ
- ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి మీడియా ముందుకు వచ్చిన ప్రధాని

పెన్ పవర్ డెస్క్:పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి పాకిస్థాన్ ను భారత్ చావుదెబ్బ కొట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో యావత్ భారతావనిని ఉద్దేశించి ప్రసంగించారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారని వెల్లడించారు. ఈ భయానక ఉగ్రదాడితో

వివరాలు 2లో..

## జిహాద్ మా విధానం.. ఆర్మీ చీఫే జిహాదీ జనరల్!..

**మీడియా సమావేశంలో పాక్ ఆర్మీ ఆఫీసర్లు**



పెన్ పవర్ డెస్క్: పాకిస్తాన్ ఆర్మీ మరోసారి తమ బుద్ధిని బయట పెట్టుకుంది. జిహాదే తమ విధానమని స్పష్టం చేసింది. అంతే కాదు ఆర్మీ చీఫ్ జిహాదీ జనరల్ అని వెల్లడించింది. మీడియా సమావేశంలో ఆర్మీ అధికారులు ఈ మేరకు ఈ వ్యాఖ్యలు చేశారు. జనరల్ జియా ఉల్ హక్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే తమ అధికారిక నినాదంలో మార్పు వచ్చినట్లు చెప్పారు. మార్గదర్శక సూత్రాలైన ఇత్తెహాద్(ఐక్యత), యాకీన్

వివరాలు 2లో..

## యుద్ధం అంటే రొమాంటిక్ కాదు

**ఆర్మీ మాజీ చీఫ్ కీలక వ్యాఖ్యలు**




- యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదన్న జనరల్ మనోజ్ నరవణె
- ఎన్నో కుటుంబాలు ప్రియమైన వారిని కోల్పోవాల్సి ఉంటుందని వ్యాఖ్య
- సరిహద్దుల్లో నివసించే వారి పరిస్థితి దారుణంగా ఉంటుందన్న మాజీ ఆర్మీ చీఫ్
- యుద్ధం అనివార్యమైతే తప్ప, అది చివరి ప్రత్యామ్నాయంగానే ఉండాలని సూచన

వివరాలు 2లో..

# పాకిస్థాన్ లో భూకంపం

- పాకిస్థాన్లో సోమవారం మధ్యాహ్నం భూకంపం
- రిక్టర్ స్కేల్పై 4.6గా తీవ్రత నమోదు
- గత మూడు రోజుల్లో ఇది మూడో భూప్రకంపన
- శనివారం 5.7, 4.0 తీవ్రతతో రెండు భూకంపాలు
- భారత, యురేషియా ఫలకాల సరిహద్దులో పాక్ ఉండటమే కారణం




పెన్ పవర్ డెస్క్:పొరుగు దేశం పాకిస్థాన్లో మరోసారి భూమి కంపించిం ది. సోమవారం మధ్యాహ్నం భారత కాలమానం ప్రకారం 1:26 గంటలకు పాకిస్థాన్లో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్

వివరాలు 2లో..

## కరెంట్ ఛార్జీల పెంపుపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కీలక ప్రకటన



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కరెంట్ ఛార్జీలు పెంచుతున్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీంతో గృహ వినియోగదారులు ఆందోళన చెందుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇళ్లకు వస్తున్న కరెంట్ బిల్లులు భయపెడుతున్నాయని, మరోసారి ధరలు పెంచితే ఎలాగంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. ఈ మేరకు ఆయన కరెంట్ ఛార్జీల పెంపుపై కీలక ప్రకటన చేశారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీలు పెంచమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఛార్జీలను పెంచే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదన్నారు. కావాలనే

వివరాలు 2లో..

## ముగిసిన భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల హాట్లైన్ సంప్రదింపులు

- డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి భేటీ
- హాట్లైన్ ద్వారా మాట్లాడుకున్న రాజీవ్ ఘూయ్, కాశిప్ చౌదరి
- చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అంశాలపై ఉత్కంఠ!



పెన్ పవర్ డెస్క్:భారత్, పాకిస్తాన్ దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మి లిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓలు) మధ్య నేడు చర్చ లు జరిగాయి. హాట్లైన్ ద్వారా భారత డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘూయ్, పాకిస్థాన్ డీజీఎంఓ మేజర్ జనరల్ కాశిప్ చౌదరి సంభాషిం చారు. సైనిక కార్యకలాపాలకు సంబంధించిన కీలక బాధ్యతలు నిర్వర్తించే ఈ ఉన్నతాధికారుల మధ్య తొలి దశ సంప్రదింపులు సాయంత్రం ముగిశాయి. వాస్తవానికి మధ్యాహ్నం 12 గంటలకు జరగాల్సిన చర్చలు,

వివరాలు 2లో..

## పోలీస్ విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లె పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయిన సంగతి తెలిసిందే. కొంతమంది కార్యకర్తలు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిని విచారణకు పిలిచారు. పాపిరెడ్డిపల్లెలో జగన్ హెలికాప్టర్ ల్యాండైన తర్వాత పలువురు కార్యకర్తలు, అభిమానులు దూసుకొచ్చారు. ఈ సందర్భంగా జగన్ భద్రతపై తాము చేసిన

వివరాలు 2లో..



## ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో నాగార్జున సందడి

- డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ ప్రక్రియ కోసం రాక
- అవసరమైన ఫొటో, సంతకం సమర్పించిన నాగార్జున
- కార్యాలయ సిబ్బందితో సరదాగా సెల్ఫీలు

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ సినీ నటుడు అక్కినేని నా గార్జున సోమవారం హైదరాబా ద్లోని ఖైరతాబాద్ రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాలయాన్ని సందర్శిం చారు. తన డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగి యడంతో, దానిని పునరు ద్ధరించుకునేందుకు వ్యక్తిగతంగా ఆర్టీఏ కార్యాలయానికి

వివరాలు 2లో..



## జైపూర్ క్రికెట్ స్టేడియానికి మరోసారి బాంబు బెదిరింపులు

- మూడు రోజుల వ్యవధిలో స్టేడియానికి రెండోసారి బెదిరింపులు
- స్పోర్ట్స్ కౌన్సిల్ అధికారిక ఈమెయిల్ ఐడీకి బెదిరింపు మెయిల్
- బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పోలీసుల తనిఖీలు
- సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు
- ఈ నెల 9న కూడా ఇదే మాదిరి బెదిరింపు మెయిల్




పెన్ పవర్ డెస్క్:దాయాది పాకిస్థాన్తో ఉద్రిక్తతల వేళ దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నా యి. పలు విమానాలను, ఎయిర్పోర్టులను, క్రికెట్ స్టేడియాలను పేల్చివే స్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. తాజాగా జైపూర్లోని

వివరాలు 2లో..

## ఏపీపీఎస్సీ స్కాంలో గౌతమ్ సవాంగ్ హస్తం ఉంది: నీలాయపాలెం విజయ్ కుమార్ సంచలన ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)లో భారీ కుంభకోణం జరిగిందని, ఇందులో తాడేపల్లిలోని కీలక వ్యక్తులతో పాటు అప్పటి ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ పాత్ర కూడా ఉందని బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్, టీడీపీ నేత నీలాయపాలెం విజయ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. నేడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గౌతమ్ సవాంగ్ స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) వెనుక అనేక అనుమానాలున్నాయని అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ, "జగన్ నియమించిన గౌతమ్ సవాంగ్ నిజంగా తప్పు చేయకపోతే, ఇంకా మూడేళ్ల సర్వీసు ఉండగానే ఎందుకు వీఆర్ఎస్ తీసుకుని పారిపోయారో

వివరాలు 2లో..

- ఏపీపీఎస్సీ కుంభకోణంలో సవాంగ్, తాడేపల్లి పెద్దల పాత్ర ఉందని ఆరోపణలు
- కోర్టును తప్పుదారి పట్టించారని వెల్లడి
- సవాంగ్, పీఎస్ఆర్ ఆంజనేయులు శిక్షార్హులన్న నీలాయపాలెం విజయ్ కుమార్
- విచారణ జరిపించాలని స్పష్టీకరణ

## ఎడిటర్ వ్యూ

### మాట మీద నిలబడుతుందా?

ఇండియా - పాక్ ల మధ్య చర్చలు జరగనున్నాయి. రెండు దేశాల దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ మధ్య చర్చలు ప్రారంభం కానున్నాయి. హాట్ లైన్ మధ్య ఇరుదేశాలకు చెందిన సైనికాధికారులు మధ్యాహ్నం పన్నెండు గంటలకు చర్చించనున్నారు. అయితే పాక్ ను ఎంత వరకూ నమ్మొచ్చన్నదే ఇప్పుడు జరుగుతున్న చర్చ. ఎందుకంటే గత కొన్ని దశాబ్దాలుగా పాక్ వంకరబుద్ధి గురించి అందరికీ తెలిసిందే. అంతర్జాతీయ సమాజం కూడా పాక్ కుటిల బుద్ధిని తెలిసి కూడా దుష్టుడికి దూరంగా ఉండాలని మౌనంగా ఉంటోంది. అయితే పాక్ తో చర్చలు అంటే శాంతి కోసమే అయినా అది ఎంత మేరకు మాట మీద నిలబడుతుందన్నది మాత్రం అనుమానమేనంటున్నారు.

**ఉగ్రవాదులను అప్పగిస్తుందా?**

ఎందుకంటే గత అనుభవాలు మనకు అనేక విషయాలు నేర్పాయి. అనేక సార్లు పాక్ దిగివచ్చినట్లు కనిపించినట్లు నటించి తిరిగి ఉగ్రవాదులతో భారత్ పై దాడులు చేయిస్తూనే ఉంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ ఈ చర్చల్లో ముఖ్యంగా ఉగ్రవాదులను తమకు అప్పగించాలన్న డిమాండ్ ను పెట్టనుంది. అయితే పాక్ మాత్రం అందుకు ఎంత మాత్రం సుముఖత వ్యక్తం చేయదన్నది అందరికీ తెలుసు. తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పాక్ వెనక్కు తగ్గింది కానీ లేకుంటే ఎవరి రాయబారాలకు తల్గొగ్గే ఘటం కాదన్నది కూడా అందరికీ తెలుసు. అందుకే ఉగ్రవాదులను అప్పగించాలన్న భారత్ డిమాండ్ ను మాత్రం పాక్ తలూపినట్లే ఊపి తిరిగి మామూలు పరిస్థితికి చేరుకుంటుందన్నది విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు.

**బెదిరింపులతోనే...**

యుద్ధాన్ని ఎవరూ కోరుకోరు. భారత్ కూడా యుద్ధం జరిపితే పై చేయి అవ్వొచ్చేమో కాని ఆర్థికంగా నష్టం కూడా భారత్ కు అంతే స్థాయిలో ఉంటుందన్నది ఆర్థిక నిపుణుల అంచనా. పాక్ ను బెదిరింపులతో లొంగదీసుకోవడమే మంచిదని పలువురు సూచిస్తున్నారు. అయితే బెదిరింపులకు లొంగే దేశం పాక్ కాదన్నది కూడా అందరికీ తెలుసు. యుద్ధం అనివార్యమయితే తప్ప అదిఆఖరి అస్త్రంగానే చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ దశలో పాక్ కూడా సింధూ జలాల విషయంలో తమకు అనుకూలంగా వ్యవహరించాలని కోరనుంది. కానీ భారత్ మాత్రం ఇప్పటికే దానిపై పునరాలోచన చేసే ప్రసక్తి లేదని తెలిపింది. మరి నేడు జరిగే చర్చలు ఏ రకంగా ముందుకు వెళతాయన్నది మాత్రం సందేహమే అయినప్పటికీ.. యుద్ధం శాశ్వత పరిష్కారం కాదు.. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలి కనుక వాటిని కొనసాగించాల్సిందే.

# మన మహిళల సిందూరం తుడిచివేసిన వారికి బుద్ధి చెప్పడానికే 'ఆపరేషన్ సిందూర్'

- మొదటి పేజీ తరువాయి

దేశమంతా నివ్వెరపోయిందని, ఈ ఉగ్రదాడులపై ప్రతి హృదయం ప్రతీకార జ్వాలలతో రగిలిపోయిందని అన్నారు. "ప్రజలు, రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల వారు ఒక్కతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డారు. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేసిన వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో... అదే ఆపరేషన్ సిందూర్. గత నాలుగు రోజులుగా భారత సైన్యం పోరాట సామర్థ్యాన్ని చూస్తున్నాం. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాద శిబిరాలపై భారత్ క్షిపణులు, డ్రోన్లతో కచ్చితత్వంతో దాడులు చేశాయి. బహావల్ పూర్, మురిడ్కే వంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేయడం ద్వారా భారత్ బీభత్సం సృష్టించింది. ఈ సందర్భంగా మనదేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. మన నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సత్తా ఏంటనేది దేశం మొత్తానికి తెలిసింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం మొత్తం చూసింది. భారత రక్షణ దళాలు చూపిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికంగా నిలుస్తాయి" అని కొనియాడారు.

# పాకిస్థాన్ లో భూకంపం

- మొదటి పేజీ తరువాయి

ఫర్ సిస్మోలజీ వెల్లడిం చింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు తెలిపింది. తాజా భూకంపం వల్ల ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు ఎటువంటి నివేదికలు అందలేదని అధికారులు పేర్కొన్నారు. గత మూడు రోజుల్లో పాకిస్థాన్‌లో భూమి కంపించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. శనివారం కూడా పాకిస్థాన్‌లో రెండుసార్లు భూకంపాలు సంభవించాయి. శనివారం ఉదయం 5.7 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం రాగా, ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే 4.0 తీవ్రతతో మరోసారి భూమి కంపించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ నివేదించింది. భూ ఉపరితలానికి సమీపంలో (తక్కువ లోతులో) సంభవించే భూకంపాలు సాధారణంగా ఎక్కువ ప్రమాదకరమని భూగర్భ శాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి భూకంపాల వల్ల భూమి తీవ్రంగా కంపిస్తుందని, తద్వారా నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు. శనివారం సంభవించిన భూకంపాలు ఈ కోవకు చెందినవేనని భావిస్తున్నారు.

భౌగోళికంగా పాకిస్థాన్ అత్యంత క్రియాశీలకమైన ప్రాంతంలో ఉంది. భారత, యురేషియా టెక్టోనిక్ ఫలకాల సరిహద్దు సమీపంలో ఈ దేశం విస్తరించి ఉండటంతో తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ప్రపంచంలోనే అత్యధిక భూకంప ప్రభావిత ప్రాంతాలలో పాకిస్థాన్ ఒకటి. ముఖ్యంగా దేశంలోని బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా, గిల్గిత్-బల్టిస్థాన్ వంటి ప్రావిన్సులు ప్రధాన భూకంప రేఖల (ఫాల్ట్ లైన్స్) వెంబడి ఉండటంతో అక్కడ భూప్రకంపనల ముప్పు ఎల్లప్పుడూ అధికంగానే ఉంటుంది.

# ఏపీపీఎస్సీ స్కాంలో గౌతమ్ సవాంగ్ హస్తం ఉంది: నీలాయపాలెం విజయ్ కుమార్ సంచలన ఆరోపణలు

- మొదటి పేజీ తరువాయి

సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను తొలగించడం అత్యంత కష్టమైన ప్రక్రియ అని, సుప్రీంకోర్టు, పార్లమెంటు, కమిటీ వంటి అనేక దశలు దాటాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాంటిది, సవాంగ్ తనంతట తానుగా పదవి వదిలి వెళ్లడం వెనుక కుంభకోణంలో ఆయన పాత్ర ఉందనే అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. 2018లో టీడీపీ హయాంలో విడుదలైన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించిన పరీక్షలను వైసీపీ ప్రభుత్వం నిర్వహించిందని, అయితే మూల్యాంకన ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని విజయ్ కుమార్ ఆరోపించారు. "అత్యంత గోప్యంగా, అర్హులైన వారితో చేయించాల్సిన పేపర్ల మూల్యాంకనాన్ని, అప్పటి సెక్రటరీ పీఎస్ఆర్ ఆంజనేయులు, ఛైర్మన్ గౌతమ్ సవాంగ్‌లు కలిసి తమ అనుయాయులకు చెందిన 'కామ్‌సైన్' అనే సంస్థకు అప్పగించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో, ఎలాంటి అర్హత లేని వారితో డిజిటల్‌గా మూల్యాంకనం చేయించారు" అని విమర్శించారు. ఈ అక్రమాలపై అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు జోక్యం చేసుకుని మ్యాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశించిందని విజయ్ కుమార్ తెలిపారు. అయితే, కోర్టు ఆదేశాలను సైతం పక్కనపెట్టి, రెండోసారి విజయవాడ-గుంటూరు మధ్య ఉన్న హాయ్‌ల్యాండ్ రిసార్టులో రహస్యంగా మూల్యాంకన కార్యక్రమం చేపట్టారని ఆరోపించారు. "ప్రొఫెసర్లు దిద్దాల్సిన పేపర్లను ఆటో డ్రైవర్ల భార్యలు, వెల్డర్లు, వంటవాళ్లు, చంటిపిల్లల తల్లులతో దిద్దించారు. ఇది అత్యంత దారుణం" అని అన్నారు. ఈ రెండో మూల్యాంకనం గురించి సవాంగ్, ఆంజనేయులు కోర్టుకు పచ్చి అబద్ధాలు చెప్పారని, హాయ్‌ల్యాండ్‌లో అసలు మూల్యాంకనమే జరగలేదని బుకాయించారని ఆరోపించారు. అయితే, అభ్యర్థులు ఫుడ్ బిల్లులు, సెక్యూరిటీ బిల్లులు వంటి ఆధారాలను కోర్టుకు సమర్పించారని తెలిపారు. రెండోసారి దిద్దిన ఫైళ్లను సవాంగ్ దాచిపెట్టారని కూడా విజయ్ కుమార్ ఆరోపించారు.

ఈ మొత్తం వ్యవహారంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, కామ్‌సైన్ ఛైర్మన్ మధుపైనా కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో నియమితులైన ప్రొఫెసర్ ఉదయ్ భాస్కర్‌ను ఛాంబర్‌లోకి కూడా

రానివ్వకుండా అవమానించారని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. మద్యం కుంభకోణంలో సీబీఐ దర్యాప్తులో నిజాలు వెలుగులోకి వచ్చినట్లే, ఏపీపీఎస్సీ కుంభకోణంపై కూడా సమగ్ర విచారణ జరిపి, గౌతమ్ సవాంగ్, పీఎస్ఆర్ ఆంజనేయుల పాత్రను తేల్చాలని, వారిని శిక్షించాలని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న ఏపీపీఎస్సీ సభ్యులు ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ కుంభకోణం వెనుక ఎవరున్నారో, కోర్టును ఎందుకు తప్పుదోవ పట్టించారో నిగ్గు తేల్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# జైపూర్ క్రికెట్ స్టేడియానికి మరోసారి బాంబు బెదిరింపులు

- మొదటి పేజీ తరువాయి

సవాయ్ మాన్‌సింగ్ క్రికెట్ స్టేడియానికి మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. స్టేడియానికి ఈరోజు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అదనపు ఎస్పీ లలిత్ శర్మ వెల్లడించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈమెయిల్‌తో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని స్టేడియాన్ని ఖాళీ చేయించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ లలిత్ శర్మ తెలిపారు.

కాగా, మూడు రోజుల వ్యవధిలో స్టేడియానికి బాంబు బెదిరింపులు రావడం ఇది రెండోసారి. మే 9న కూడా జైపూర్ స్టేడియానికి ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఈమెయిల్ పంపారు. స్టేడియంలో పేలుడు జరగవచ్చని హెచ్చరించారు.

వీలైనంత వరకూ ప్రతి ఒక్కరినీ రక్షించుకోండి అంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు దర్యాప్తు చేపట్టారు. అంతకుముందు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్‌కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన సంగతి తెలిసిందే.

# యుద్ధం అంటే రొమాంటిక్ కాదు

**పెన్ పవర్ డెస్క్:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే రొమాంటిక్ వ్యవహారం కాదని, అదొక బాలీవుడ్ సినిమా అసలే కాదని ఆయన స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణానికి స్వస్తి పలికి, దౌత్య మార్గాల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో జనరల్ నరవణె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యుద్ధం లేదా హింస అనేవి మనం ఆశ్రయించాల్సిన చివరి మార్గాలు కావాలి. అందుకే మన ప్రధానమంత్రి 'ఇది యుద్ధాల యుగం కాదు' అని అన్నారు. అవివేకులైన కొందరు మనపై యుద్ధాన్ని రుద్దినా, మనం దానిని ప్రోత్సహించకూడదు" అని పేర్కొన్నారు. పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని కొందరు ప్రశ్నిస్తున్నారని చెబుతూ, "ఒక సైనికుడిగా, ఆదేశాలు వస్తే నేను యుద్ధానికి వెళతాను. కానీ, అది నా మొదటి ఎంపిక కాదు" అని జనరల్ నరవణె తేల్చిచెప్పారు. దౌత్యానికి, చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడానికే తాను ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, సాయుధ పోరాటం వరకు పరిస్థితి రాకుండా చూడాలని కోరుకుంటానని అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా పిల్లలు పడే ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. "షెల్లింగ్ జరిగినప్పుడు, రాత్రిపూట సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీయాల్సి రావడం వంటి భయానక దృశ్యాలు చిన్నారుల మనసులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధ తరతరాలు వెంటాడుతుంది. పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీఎస్‌డీ)

బారిన పడిన వారు, భయంకరమైన ఘటనలు చూసిన ఇరవై ఏళ్ల తర్వాత కూడా చెమటలతో నిద్రలేచి, మానసిక చికిత్స అవసరమయ్యే పరిస్థితులు ఉంటాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశాల మధ్యే కాకుండా, కుటుంబాలు, రాష్ట్రాలు, ప్రాంతాలు, వర్గాల మధ్య కూడా విభేదాలను హింస ద్వారా కాకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "జాతీయ భద్రతలో మనమందరం సమాన భాగస్వాములం. హింస దేనికీ సమాధానం కాదు" అని నరవణె ఉద్ఘాటించారు. భారత్, పాకిస్థాన్ లు శనివారం భూమి, ఆకాశం, సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయడానికి ఒక అవగాహనకు వచ్చిన నేపథ్యంలో జనరల్ నరవణె వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# కరెంట్ ఛార్జీల పెంపుపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కీలక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలని మంత్రి మండిపడ్డారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాలో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశామన్నారు. పీక్ అవర్స్‌లోనూ రూ. 4.60లకు విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం కుదిరిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి కోరారు.

# పోలీస్ విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి

- మొదటి పేజీ తరువాయి

సూచనలను తోపుదుర్తి పెడచెవిన పెట్టారని విమర్శించారు. తోపుదుర్తి మాటలతో రెచ్చిపోయిన కార్యకర్తలు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. వైసీపీ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి రెచ్చగొట్టాడని తమ దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వివరించారు. దీంతో ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు పంపించారు. తాజాగా సోమవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లి పీఎస్‌లో పోలీసుల విచారణకు హాజరయ్యారు.

# ముగిసిన భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల హాట్‌లైన్ సంప్రదింపులు

- మొదటి పేజీ తరువాయి

సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ, ఉద్రిక్తతల తగ్గింపు, పీఓకే తదితర అంశాలపై డీజీఎంఓలు చర్చించి ఉంటారని భావిస్తున్నారు.

సాధారణంగా ఇరు దేశాల డీజీఎంఓల మధ్య హాట్‌లైన్ ద్వారా లేదా ఇతర ప్రత్యేక మార్గాల ద్వారా సంప్రదింపులు జరుగుతుంటాయి. సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు, కాల్పుల విరమణ ఒప్పందాల అమలు, అనుకోని సంఘటనల నివారణ వంటి అంశాలపై ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఇరు సైన్యాల మధ్య సమన్వయం, సమాచార మార్పిడికి ఈ వ్యవస్థ అత్యంత కీలకంగా పనిచేస్తుంది. అయితే, నేటి చర్చల్లో ఏయే అంశాలు ప్రస్తావనకు వచ్చాయి, ఏమైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారా అనే వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు, సరిహద్దుల్లో శాంతి స్థాపన దృష్ట్యా డీజీఎంఓ స్థాయి చర్చలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

# జిహాద్ మా విధానం.. ఆర్మీ చీఫే జిహాదీ జనరల్!..

- మొదటి పేజీ తరువాయి

(విశ్వాసం), తంజీమ్(క్రమశిక్షణ) ల స్థానంలో ఇమాన్?(విశ్వాసం), తక్వా(దైవభక్తి), జిహాద్? ఫి%-%సబిలిల్లా(దేవుడి పేరు మీద పోరాటం)లను చేర్చినట్లు తెలిపారు. ఇమాన్, తఖ్వా, జిహాద్ ఫి-సబిలిల్లా, అంటే విశ్వాసం, భక్తి మరియు దేవుని పేరు మీద పోరాటం అని అర్థం, అని ఆయన అన్నారు. ఒకవైపు కాల్పుల విరమణకు సిద్ధమంటూ ప్రతిపాదన చేసిన పాకిస్తాన్? ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే ఉల్లంఘనకు పాల్పడింది. తాజాగా ఇరు దేశాలకు చెందిన మిలిటరీ ఆపరేషన్? డీజీల మధ్య చర్చలు జరగాల్సి ఉన్న రోజునే అక్కడి ఆర్మీ అధికారులు మరోసారి ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.

# ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో నాగార్జున సందడి

- మొదటి పేజీ తరువాయి

విచ్చేశారు. లైసెన్స్ పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా నాగార్జున అక్కడ అవసరమైన లాంఛనా లను పూర్తి చేశారు. అధికారులు సూచించిన మేరకు ఆయన తన ఫొటోను అందించడంతో పాటు, సంబంధిత పత్రాలపై సంతకం చేశారు. తమ అభిమాన నటుడు నాగార్జున స్వయంగా కార్యాలయానికి రావడంతో అక్కడి సిబ్బంది, అధికారులు ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. నాగార్జున కూడా వారిని నిరాశపరచకుండా వారితో కలిసి సరదాగా ఫొటోలకు పోజులిచ్చారు. సిబ్బందితో కాసేపు ముచ్చటించి, అనంతరం తన వాహనంలో అక్కడి నుంచి నిష్క్రమించారు.

పెన్ పవర్
ప్రకాశం



## కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో

# ఖాళీగా ఉంటున్న సబ్ ఇంజనీర్ పోస్టు

**ఆరు మాసాలుగా ఖాళీగా ఉంటున్న సబ్ ఇంజనీర్ కుర్చీ**

**కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్గా పనిచేస్తున్న బుచ్చా నాయక్ మార్కాపురం నకు బదిలీ.**

**నాయక్ స్థానంలో మరొకరి నియమించకపోవడంతో ఇబ్బంది పడుతున్న కార్యాలయ సిబ్బంది, విద్యుత్ వినియోగ దారులు.**

**కొమరోలు పెన్ పవర్ మే 12**

కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ పోస్టు గత ఆరు మాసాలుగా ఖాళీగా ఉంటున్నది. దీనితో కార్యాలయ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందుల గురవుతున్నారు. కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న బుచ్చా నాయక్ ను గత6 మాసాల క్రితం మార్కాపురంనకు బదిలీ చేశారు. అయితే ఆయన స్థానంలో మరొక సబ్ ఇంజనీర్ ను నియమించకపోవడంతో స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ కుర్చీ ఖాళీగా ఉంటున్నది. దీనితో కార్యాలయ సిబ్బంది తో పాటు వివిధ అవసరాల కోసం కార్యాలయానికి వస్తున్నా వినియోగదారులు సైతం తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొత్త మీటర్లు మంజూరు కావాలన్నా ,పాత మీటర్ల స్థానంలో కొత్త మీటర్లు అవసరం ఉన్నా, మీటర్లలో వ్యత్యాసాలు ఉన్నా, సబ్ ఇంజనీర్ ద్వారానే ఆ పనులు జరగవలసి ఉన్నవి. అంతేగాక రైతులకు ఎస్టిమేషన్లు వేయాలన్నా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు కు ఎస్టిమేషన్లు వేయాలన్న సబ్ ఇంజనీర్ పాత్ర కీలకం. క్షేత్రస్థాయిలో అసిస్టెంట్ ఇంజనీర్ పాత్ర ఎంత కీలకమో , కార్యాలయంలో సబ్ ఇంజనీర్ పాత్ర అంతే కీలకం .అయితే కొమరోలు విద్యుత్ శాఖ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ పోస్టు గత 6 మాసాలుగా ఖాళీగా ఉంటున్నందువల్ల కార్యాలయ సిబ్బంది విద్యుత్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందులకు గురవుతున్నారు. కావున కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉంటున్న సబ్ ఇంజనీర్ పోస్టును వెంటనే భర్తీ చేసి తమకు సౌకర్యం కల్పించాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు. సబ్ ఇంజనీర్ పోస్ట్ ఖాళీగా ఉంటున్న విషయంపై కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు వివరణ కోరగా తమ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ పోస్టు ఖాళీగా ఉంటున్నదని, అయితే కార్యాలయ సిబ్బందికి, విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందరికీ మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆయన వివరించారు.

## పొగాకు రైతులకు

# గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కందుకూరు పెన్ పవర్, మే 12:**

ఒంగోలు ప్రకాశం భవన్ లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, పొగాకు బోర్డు ఈడీ సహచర ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి పొగాకు రైతు సమస్యలపై జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో రైతులు పొగాకు పంట ఎక్కువగా సాగు చేస్తుంటారు .. గత సంవత్సరం





పొగాకు ధరలతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా తక్కువగా ఉన్నాయని, ఈ సంవత్సరం రైతు పెట్టుబడులు భారీగా పెరగటం వలన, ధరలు ఆశాజనకంగా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు.. కావున పొగాకు బోర్డు, ప్రభుత్వం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు తరఫున ఎమ్మెల్యే కోరారు.

## జిల్లా అభివృద్ధికి

# సమన్వయంతో ముందుకు సాగాలి

**- జిల్లా సమీక్షా మండలి సమావేశంలో జిల్లా ఇంచార్జీ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి**

**- సమావేశంలో పాల్గొన్న మంత్రి డా. డోలా, జడ్పీ ఛైర్మన్ వెంకాయమ్మ,ఎంపీ మాగుంట, జిల్లా కలెక్టర్, శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు, కార్పొరేషన్ ఛైర్మన్ లు, ఒంగోలు నగర మేయర్**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన పేద వర్గాల ప్రజలకు సమగ్రంగా అందించడంతో పాటు ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమగ్రమైన ప్రణాళికలతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డ్రింకింగ్ వాటర్, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి ఆయా కార్యక్రమాల అమలులో నెలకొని వున్న సమస్యల పరిష్కారానికి ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, శాసన మండలి సభ్యులు, తూమాటి మాధవరావు, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఎస్.ఎన్ పాడు, కందుకూరు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, కందుల నారాయణ రెడ్డి, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి,ముత్తుముల అశోక్ రెడ్డి, డా.బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, టి. చంద్రశేఖర్, బి.ఎన్ విజయ కుమార్, ఇంటూరి నాగేశ్వర రావు, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, ఎపి స్టేట్ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎపి మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. పి విజయ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా సమీక్ష మండలి సమావేశంలో సహచర మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్ల సమక్షంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డ్రింకింగ్ వాటర్, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన, పిజిఆర్ఎస్ తదితర శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలులో క్షేత్ర స్థాయిలో ఉన్నటువంటి సమస్యలపై పూర్తిగా అవగాహన కల్పించుకొని కూలంకషంగా చర్చించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. తొలుత ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుచున్న పనుల పురోగతిపై చర్చించడం జరిగిందని, ఉపాధి లేని పేద వర్గాల ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా కచ్చితంగా ఉపాధి కల్పించడంతో పాటు జరుగుచున్న పనులు సత్వరం పూర్తిచేసేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎక్కడా ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడరాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందు కనుగుణంగా వేసవిలో సురక్షిత త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని 17 మండలాల్లో కరువు ఉన్నదని అధికారులు నివేదికలు ఇచ్చారని, ఆ ప్రాంతాలతో పాటు జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి సమగ్రమైన ప్రణాళికతో జిల్లా యంత్రాంగం మంత్రి డా. డోలా వీరాంజనేయ స్వామి నాయకత్వంతో ముందకు సాగాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు ఏపీ గ్రామాల్లో రక్షిత త్రాగునీటి పథకాలకు మరమ్మత్తులు చేయించాల్సి ఉంది, అందుకవసరమైన నిధుల లభ్యత, తదితర వివరాలతో వెంటనే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. జల జీవన్ మిషన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చినటు వంటి ఒక వరమని, గడిచిన 5 సంవత్సరాల కాలంలో జల జీవన్ మిషన్ కార్యక్రమం కింద పనులు చేపట్టలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర గ్రాంటు నిధులు మంజూరు చేయకపోవడంతో చాలా పనులు ఆగిపోయాయని, జల జీవన్ మిషన్ కార్యక్రమం ఈ సంవత్సరం ముగింపు దశకు వచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని జల్ జీవన్ మిషన్ పథకాన్ని రాష్ట్రంలో మరో రెండేళ్ళు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో ఈ పథకంను రాష్ట్రంలో 2028 వరకు పొడిగించడం జరుగుతుందని ప్రధాన మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా త్రాగు నీరు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే జల జీవన్ మిషన్ కార్యక్రమాన్ని గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కరువు పీడిత ప్రాంతంగా ఉన్నటువంటి ప్రకాశం జిల్లా లో త్రాగు నీటి పథకాలను మరింత వేగవంతం చేయడానికి కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సంక్షేమ ఫలాలు పేద వర్గాల ప్రజలకు, మధ్యతరగతి రైతు కుటుంబాలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో నెలకొని వున్న పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ రోజు పొగాకు బోర్డు అధికారులతో, పొగాకు రైతులతో మాట్లాడటం జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతులకు అండగా వుంటూ వారి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. పట్టణ, నగర ప్రాంతాలల్లో నిర్ధకమైన, ఖాళీగా ఉన్నటువంటి స్థలాలను అభివృద్ధి చేయుటకు ఎ విధమైన ప్రాజెక్ట్ పెట్టితే బాగుంటుంది , ఆయా నగర కార్పోరేషన్ లకు ఆదాయం వనరులు సమకురుతాయన్న అంశంపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు వారు నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పోరేషన్ ఎన్ బి సి సి అనే సంస్థ తీసుకురావడం జరిగిందని, ఆ సంస్థ వారు వివరాలను కూడా వివరించడం జరిగిందని, ఈ విషయాన్ని

తరువాయి 4లో..

# పోలీసు గ్రీవెన్స్‌కు 50 ఫిర్యాదులు





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. పోలీసు గ్రీవెన్స్ కు 50 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నలుదిక్కులా నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు సత్వరమే న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పియస్ డిఎస్పీ రమణ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డీటీసి ఇనస్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై రజియా సుల్తాన సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి రైతు మృతి

## కేసు నమోదు



**గుడ్లూరు, పెన్ పవర్, మే 12:**

గత రెండు రోజుల క్రితం పొలంలో రైతు గడ్డి మందు తాగగా, చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందడం జరిచినదని స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని చెంచిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నరాల శ్రీనివాసులు రెడ్డి (52), తాను వ్యవసాయ అవసరాల నిమిత్తం మరియు తన పిల్లల చదువుల కోసం నగదును అప్పుగా తీసుకొన్నారు. వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పు తీర్చలేక మనస్థాపం చెంది 10వ తేదీన ఎనిమిది గంటలకు పొలానికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి, తన పత్తి పొలంలోకి వెళ్లి గడ్డిమందు తాగి పడిపోగా, శ్రీనివాసరెడ్డి ని చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయిస్తుండగా, సోమవారం అనగా 12వ తేదీ తెల్లవారుజామున చికిత్స పొందుతూ చనిపోవడం జరిగినదని పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ రియాజ్ ను కలసిన జహీర్

**పొదిలి, పెన్ పవర్, మే 12**

జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ గా నియమితులైన షేక్ రియాజ్ ను పొదిలి జనసేన నాయకులు షేక్ ఖాదర్ జహీర్ కలిశారు సోమవారం నాడు మంగళగిరిలోని రియాజ్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని, శుభాకాంక్షలు తెలియజేశారు.



# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో ముందుకు సాగాలి




















సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం వుందని మంత్రి తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా లో ఫారం పాండ్స్ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. మూగ జీవాలకు కుడా త్రాగునీటిని అందించే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెల నిర్మాణాలను జిల్లాలో చేపట్టినట్లు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామీ తెలిపారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో పంచ ప్రాధ్యానత కింద ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుచున్నవని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ఉపాధి హామీ పనులు క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ నగర ప్రాంతాలల్లో ఖాళీగా ఉన్నటువంటి స్థలాలను అభివృద్ధి చేయుటకు నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పోరేషన్ వారిచే పరిశీలన చేయించడం జరుగుచున్నదని తెలిపారు. ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు లేని నియోజక వర్గం కొండపి నియోజకవర్గమని, ఈ నియోజక వర్గం పై ప్రత్యేక దృష్టి సారించి రక్షిత మంచినీటి పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాకల బీచ్ ను అభివృద్ధి చేయాలని అలాగే సింగరాయకొండ, టంగుటూరు, సూరారెడ్డిపాలెం వద్ద ఆర్ ఓ బి నిర్మాణాలకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని తెలిపారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, బింగినిపల్లి చెరువు పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా జరుగుచున్నందున మంచినీటి వనరులు ఉప్పు నీటిగా మారుతున్నాయని, దీనిపై అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం అన్ని పంటల్లో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతాంగాన్ని ఆదు కోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ, ఒంగోలు నగర ప్రజలకు సురక్షిత త్రాగు నీటి సరఫరాతో పాటు అమృత్ పథకం కింద చేపట్టిన పనులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. గత ప్రభుత్వం హయాంలో 23,636 మందికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అందులో సుమారు 13 వేల మంది లబ్దిదారులను అనర్హులుగా అధికారులు గుర్తించడం జరిగిందని, అనర్హులను తొలగించి అర్హులైన వారికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి పట్టాలు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు నియోజక వర్గంలోని 6 మండలాలలో 3 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిందని, మిగిలిన 3 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఆర్ ఎస్ ఆర్ కంటే వెబ్ ల్యాండ్ లో తక్కువ భూమి నమోదు కావడం జరిగిందని, దీనిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. కొమరోలు మండలంలో ఆర్ ఆర్ ప్యాకేజి కింద అరత లేకుండానే కొంతమంది అక్రమంగా 7 కోట్ల రూపాయలు లబ్దిపొందారని, దీనిపై సమగ్రంగా విచారణ చేయాల్సిన అవసరం వుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ ప్రకాశం జిల్లాలో చాలా గ్రామాల్లో ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల బోర్లు మరమత్తులు గురి కాగా, మరి కొన్ని చోట్ల పైప్ లైన్లు దెబ్బతిన్నాయని, వీటికి తక్షణం మరమత్తులు చేపట్టాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. గతంలో ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటిని రవాణ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. తర్లుపాడు మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులు అలసత్వం ప్రదర్శించడం జరిగిందని, దీనిపై సమగ్ర విచారం చేయాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్.ఎన్. పాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ, నాగులుప్పలపాడు రక్షిత మంచినీటి పథకం గత 10 రోజుల నుండి పనిచేయడం లేదని, సత్వరం పనిచేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

దర్శి శాసన సభ్యులు బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, నియోజక వర్గ పరిధిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని, అమృత్ పథకం కింద చేపట్టిన పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ, కనిగిరి మునిసిపాలిటి పరిధిలో మూడు గ్రామాలు విలీనం కావడం జరిగిందని, ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనులు అమలు చేయాల్సిన అవసరం వుందని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ పరిధిలోని రక్షిత మంచి నీటి పథకాలకు సంబంధిన మోటార్లు తరచూ మరమత్తులకు గురికావడంతో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వాటి స్థానంలో కొత్త మోటార్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, నియోజక వర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో సర్పంచుల తీర్మాణాలు లేకుండా ఉపాధి పనులు చేపట్టినట్లు శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటిని రవాణ చేయడం జరిగిందని, వాటికి సంబందించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

తొలుత ఆపరేషన్ సిందూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ లకు నివాళులు అర్పిస్తూ మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక మణిదీపం

# వేణుగోపాలస్వామి ఆలయం


విజయనగర కాలంనాటి ప్రాచీన గుడి



## తంజావూరు శిల్పకళకు నిదర్శనం
## 600 సంవత్సరాల చరిత్ర ఆలయ స్వంతం

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 12**

ప్రతి ఊరికి ఒక కథ ఉంటుంది ప్రతి శిదిలానికి ఒక చరిత్ర సాక్ష్యంగా నిలబడుతుంది,గత రాజుల రాజ్యపాలన, నాటి మత పరిస్థితులు తెలియజేసే సజీవ సాక్ష్యం, శిల్ప సంపద కలిగిన పురాతన దేవాలయాలు. సుమారు 600సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి తిరుణాళ్ళ సందర్భంగా పెనపవర్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

యర్రగొండపాలెం మండలంలోని కూతవేటు దూరంలోగల మిల్లంపల్లి పంచాయతీ లోగల రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాలస్వామి, చుట్టు పక్కల గల ఇరు మండాలాల ప్రజలకే కాక,గుంటూరు కర్నూలు జిల్లాల భక్తులకు ఆరాధ్య దైవంగా ఇంటి ఇలావేల్పుగా నిత్య పూజలు అందుకుంటున్నాడు. ఈ వేణుగోపాలస్వామి ఆలయాన్ని సుమారు 600సంవత్సరాల పూర్వం ముచికుందా మహాముని ప్రతిష్ట చేసారని చరిత్ర తెలియజేస్తుంది. మహాతపశక్తి దైవబలం కలిగిన ముచికుందా మహాముని అనేక శక్తులను ఏర్పాటు చేయడం వల్ల, ఈ ఆలయం మిల్లంపల్లి వేణుగోపాలస్వామిగా ప్రసిద్ధి గాంచింది. అప్పటి నుండి భక్తులు వివిధ గ్రామాలనుండి కాలినడకన దేవాలయానికి చేరుకొని నిత్య పూజలు, మాసవుస్తవాలు, బ్రహ్మ ఉస్తవాలు జరుపుతుంటారు. కేవలం మూలవీరాట్ శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహం ఏర్పాటు చేసిన ముఖాద్వారాం గాని, చుట్టూ ప్రహరీ గోడ కానీ ఉండేదికాదు. ఐతే ఆ కాలంలోనే త్రిపురాంతకం నుండి అప్పాలమ్మా అనే ఓ గొల్ల మహిళా త్రిపురాంతకం నుండి వచ్చి పాలు అమ్ముకుని తిరిగి వెళ్ళేది. ఐతే అప్పలమ్మ త్రిపురాంతకం నుండి వచ్చే సమయంలో చెరువు వద్ద గల సరస్వతి గుండం వద్ద తప్పస్సు చేసుకుంటున్న ముగ్గురు మునిశ్వరులకు నిత్యం పాలు పోస్తూ వచ్చేది. అలా 21రోజులు ముగిసిన తర్వాత ఆమే భక్తికి మెచ్చిన ఋషులు ఏదైనా వరం కోరుకోమని అప్పలమ్మాను అ దగగా తనకు ఏమి వద్దని భక్తి పూర్వకంగా సేవ చేస్తున్నన ని బదులిచ్చింది. అందుకు మెచ్చిన మునీశ్వరులు చెరువులోని నీటిని మూడు దోసిళ్లలో ఆమె ఒడిలోపోశారు. ఆ నీరు బంగారంగా మారిపోయిందని, ఆమే ఆ బంగారాన్ని అప్పటి మిల్లంపల్లి గ్రామాధికారిగావున్నా గోపాలుని రామరాజుకు ఇచ్చి వెంకటాద్రి పాలెం లోని లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాకారం, గాలి గోపురం నిర్మించి మిగిలిన పైకంతో అన్నంరాజు సీతారామయ్య ఆధ్వర్యంలో మిల్లంపల్లి వేణుగోపాలస్వామి ఆలయప్రకారం, కళ్యాణమండపం, యాగాశాలను, గాలిగొపురం నిర్మి%ళి%చవలేనని తలచినది. కానీ గాండ్ల అప్పాలమ్మ ఇచ్చిన ద్రవ్యం కప్పు బండతో సరైనదని శాసనం తెలుపుతుంది. ఆ తర్వాత ఆలయం గొప్పతనాన్ని, భక్తుల అభిమానాన్ని చూసిన శ్రీ కృష్ణ దేవరాయలు క్రీస్తు శకం 15వ శాతాబ్దంలో అసంపూర్తిగా మిగిలిన ఆలయాన్ని పూర్తి చేయుటకు తంజావూరు నుండి అన్నదమ్ములైన ఇరువురు శిల్పులను పిలిపించి, ఒంటెలపై, ఏనుగులపై, సమీప ప్రాంతాలనుండి ఏక శిల రాతిని తరలించి మొదటగా ముఖాద్వారాన్ని చెక్కించారు. అన్నదమ్ములైన ఇరువురు శిల్పలు ఒక వైపు శైవ సంప్రదాయం మరోవైపు వైష్ణవ సంప్రదాయానికి చిందిన హరిహరులకు బేధ భావం లేదని నిరూపిస్తూ పలు రకాల శిల్పాలను తిర్చిదిద్దారు. ఈ ఆలయం ముఖాద్వారాంపై నాటి శిల్పలు తీర్చిదిద్దిన పలు ప్రతిమలు, శిల్పాలు, వందల సంఖ్యలో ఉండి ఆ నాటి శిల్పకళ చతుర్యానికి అద్దంపడతాయి. ఈ ఆలయంలో కనిపించే శిల్పరీతి ఒక్క తంజావూరులోని బృహదీశ్వర ఆలయంలో తప్ప, ఎక్కడ కనిపించవనేది వాస్తవం.దేవాలయంలో విక్రమార్కుని సింహాసనం, శ్రీమహావిష్ణు అలంకారం, అష్టలక్ష్మిల వైభవం, దశవతారాలు, సమస్తదేవతలు, ఒకపక్క శివశిల్పాలు మరోపక్క వైష్ణవశిల్పాలు చూడముచ్చటగా అచ్చేరువు చెందే విదంగా ఉండటం విశేషం. ముఖాద్వారాం నుండి గర్భగుడిలోకి వెళ్లే ముందు కుడి ఎడమల గోపాలస్వామీ ద్వారా పాలకులైన జయవిజయుల శిల్పాలు వున్నాయి. అంతే కాకుండా దేవాలయంలో నైరుతినా కళ్యాణమండపం, ఇషాన్యంలో యాగశాల, ఆగ్నేయంలో వంటశాల, దక్షిణానా ప్రసాదమండపం, తూర్పునాఆంజినేయస్వామీ విగ్రహం అప్పటి వాస్తు రీతిలో నిర్మించారు. ఎంతో ప్రాచిన వైభవం కలిగిన ఈ ఆలయ నిర్మాణంలో ఎంతో విలువైన నిధులు కచ్చితంగా ఉంటాయానే ఆలోచనతో కొందరు నిధుల వేటగాళ్లు పలుచోట్ల ఇష్టారీతిగా తవ్వకాలు జరిపి విలువైన శిల్ప సంపదను నాశనం చేశారు. గుప్తానిధుల తవ్వకాలలో నాశనమైన ఈ ఆలయాన్ని 1990లో దేవదాయ, ధర్మదాయ శాఖ దత్తత తీసుకుని ప్రభుత్వానికి అప్పగించింది,నేటి నుంచి వైభవంగా వేణు గోపాల స్వామీ తిరునాళ్ళు జరుపడానికి ఆలయాకమిటి, గ్రామపెద్దలు సన్నాహాలు చేస్తున్నారు.

## ఒంగోలు తహసీల్దారుగా మధుసూదన్ రావు బాధ్యతలు స్వీకరణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

కొత్తపట్నం తహసీల్దారు గా విధులు నిర్వహిస్తున్న పిన్నిక మధుసూదన్ రావు ను బదిలీపై ఒంగోలు తహసీల్దారుగా నియమించారు. సోమవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎన్.వాసు ను వెలిగండ్ల మండలానికి బదిలీ చేశారు. పిన్నిక మధుసూదన్ రావు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. వీరు గతంలో చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లో తహసిల్దార్ గా పని చేశారు. కొత్తపట్నం తహసిల్దార్ గా కూడా ఈయనే అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.

## భక్తులు సమర్పించి నిరుపయోగముగా ఉన్న వస్తువులకు వేలంపాటలు

**నారాయణస్వామి దేవస్థానమునకు ఆదాయం రూ 11,00,000/-**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 12**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న నారాయణ స్వామి వారి దేవస్థాన ఆవరణలో ఈరోజు సోమవారం భైరవేశ్వర స్వామి వారి దేవస్థానము కార్యనిర్వాహణాధికారి డి. వంశీకృష్ణ పర్యవేక్షణలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మి నేని చిన్న ఆదినారాయణ సమక్షంలో నారాయణస్వామి దేవస్థానం నకు భక్తులచే సమర్పించబడి నిరుపయోగంగా ఉన్న ఇత్తడి గంటలు మరియు ఇత్తడి సామానులకు కేజీ.500/-, అల్యూమినియం కేజీ 1కి రేటు. రూ.181/- లకు, స్టీలు సామానులు కేజీ 1కి రూ.34/- పాత ఇనుము సామానులు రూ.26/- లకు చీమకుర్తి గ్రామమునకు చెందిన కత్తుల యాదగిరి హెచ్చు పాట మరియు బియ్యము కేజీ 1కి రూ.26/- చొప్పున హెచ్చుపాట పాడుకొనియున్నారు. ఈ మొత్తము ఐటమ్స్ ద్వారా దేవస్థానమునకు సుమారు రూ.11,00,000/-ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటదారులు, గ్రామస్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు



**గిద్దలూరు పెన్ వర్ మే 12**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు గాయత్రి మాత ఆలయం ఆవరణములో పౌర్ణమి సందర్భంగా గాయత్రి మాత యజ్ఞం నిర్వహించారు. కాకుండా బుధజయంతిని పురస్కరించుకుని బుద్ధ భగవానుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు శాక్య వంశపు రాజు రాజరికానికి దూరంగా ఉంటూ 29 సంవత్సరముల వయసులో ఇంటిని వదిలిపెట్టి సన్యాసము స్వీకరించి సత్యాన్వేషణకై బోధి వృక్షము కింద కూర్చుని 49 రోజులు కఠోరమైన ధ్యానము చేసి జ్ఞానము పొంది ఆ జ్ఞానాన్ని అందరికీ పంచాలనే ఉద్దేశంతో అష్టాంగ మార్గాలను బోధించారు వాటి ద్వారా మానవుడు ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ సర్వప్రాణుల యందు భూత దయ కలిగి ఉండి జీవహింస చేయకూడదని నీతి నిజాయితీ ఆప్యాయతలను కలిగి ఉండి జ్ఞాన సాధనకు కృషిచేసి శాంతి ఓర్పు ద్వారా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని బోధించారు ఆయన బోధించిన జ్ఞానాన్ని ధర్మ చక్ర ప్రవర్తన అంటారని హనుమంత రెడ్డి పేర్కొన్నారు . పాల్గొన్న భక్తులకు వేమన తపోవనం వారు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వంగల ప్రసూన అమ్మయ్య, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు విశ్రాంత లెక్చరర్ వడ్డే వీరారెడ్డి, విశ్రాంత సూపర్నెంట్ పాలుగుల్ల కాశిరెడ్డి,బైరెడ్డి బాలిరెడ్డి, హెల్త్ అధికారి దుగ్గా రాజశేఖర్ రెడ్డి, లెక్చరర్ పంట శివ మల్లారెడ్డి, కాశిరెడ్డి, గాయత్రి మాత భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అగ్రగామి బ్యాంకుగా తీర్చి దిద్దుతా

**- జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ కే సీతారామయ్య**

**- కే సీతారామయ్యకు పలువురి అభినందనలు**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 12**

సోమవారం సాయంత్రం ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయం లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ,ఇతర సభ్యులు ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ మిత్రులందరి సహకారంతో బ్యాంకును అభివృద్ధి చేస్తానని, రాష్ట్రంలో ఉత్తమ బ్యాంకు గా నిలుపడానికి తనవంతు కృషి చేస్తాను అని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇది రైతుబిడ్డకు దక్కిన గౌరవం అని, సీతారామయ్య హయాంలో రైతులకు విస్తృతంగా సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలా హనుమంతరావు, చిడిపోతు వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, పోతినేని శ్రీనివాస రావు, గోగినేని శ్రీనివాసరావు, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, మన్న%ళి% సుబ్బారావు, గోగినేని కిషోర్,నంబూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ మీది లక్ష్మీనరసింహ స్వామి తిరుణాల





**గిద్దలూరు పెన్ పవర్ మే 12**

గిద్దలూరు పట్టణంలోని కొండమీద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తిరునాళ్ళు ఆదివారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామిని భాజభజంత్రీల తో కొండపైకి చేర్చారు . రాత్రికి స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహునికి ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ముత్తుముల దంపతులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ముత్తుముల దంపతులకు వేదాశీస్సులు అంద జేసీ శేషవస్త్రం బహుకరించారు. సోమవారం నాడు స్వామికి గరుడోత్సవం అంగరంగ వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అగ్నిసేవ భక్తుల ను అబ్బురపరచాయి. ఈసేవలో వందలాది మందిభక్తులు పాల్గొన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

# మాజీ సర్పంచ్ రామయ్య మృతి

పొదిలి, పెన్ పవర్, మే 12



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జువ్వలేరు గ్రామ మాజీ సర్పంచ్ చాగం రెడ్డి చిన్నరామయ్య సోమవారం నాడు మృతి చెందారు ఆయన గ్రామాభివృద్ధి కోసం గట్టి కృషి చేయడంతో పాటు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కూడా పాటుపడ్డారు మాజీ సర్పంచ్ రామయ్య మృతి పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల 1996-2000 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గిద్దలూరు పెన్ పవర్ మే 12



రాచర్ల మండల కేంద్రం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1996-2000 బ్యాచ్ లో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకోవడం,వారు చదివిన తరగతి గదులు, వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. విద్య బుద్దులు నేర్పిన ఆయా సబ్జెక్టు గురువులు, ఆరోజు చెప్పిన పాఠాలు, గుర్తుకు చేసుకున్నారు. అప్పట్లో విద్యాబుద్దులు, క్రమశిక్షణ తో కూడిన విలువలు నేర్పిన గురువులకు, ఘనంగా సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు అంత్యక్షరీ పాటల పోటీలు, సంస్కృతి క కార్యక్రమం ఎంత గానో ఆకాటుకున్నాయి. అనంతరం విద్యార్థులు గురువులకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# నారాయణస్వామి ఆదాయం రూ. 2,16,060/-



చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 12

చంద్రశేఖరపురం మండలంలోని మిట్ట పాలెం నారాయణస్వామివారి దేవస్థానమునకు ఆదివారం సందర్భంగా రూ. 2,16,060/- ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ. 81.280/-, లడ్డుప్రసాదాల అమ్మకంద్వారా రూ. 29,940/-, ఆల యంవద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ. 68,660/- పంచామ్బ తాభిషేకానికి విరాళంగా రూ. 22,064/-, మహా ప్రాకార నిర్మాణానికి రూ. 11,116. ఇతర విరాళాలకింద రు. 3 వేలు విరాళం వచ్చినట్లు వారు తెలిపారు, ప్రకాశం జిల్లా మురుగమ్మి గ్రామమునకు చెందిన గోదురు ఆదినారాయణ, వినిత దంపతులు రూ. 13,600/- విలువ గల వెండి శఠగోపురం స్వామి వారికి సమర్పించినట్లు తెలిపారు.

# మైలుచర్ల గ్రామ ప్రజలకు ఆధార్ కార్డు పై అవగాహన కార్యక్రమం -ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య







చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 12

చంద్రశేఖరపురం మండలంలోని చెన్నపునాయునిపల్లి సచివాలయాన్ని ఎంపీడీఓ ఎల్ బ్రహ్మయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా హాజరు పట్టి మరియు సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, సచివాలయ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరేలా చూడాలని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేటట్లు అందుబాటులో ఉండి సమర్థవంతంగా సేవలు అందించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాకుండా ప్రజలకు అందుబాటులో లేకపోతే ప్రజలనుంచి ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు . నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ పని చేయాలన్నారు. అనంతరం వి బైలు పంచాయతీ పరిధిలోని మైలుచర్ల గ్రామమునకు వెళ్లి అక్కడి ప్రజలతో ప్రభుత్వ పథకాలు మరియు ఆధార్ కార్డు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ కార్డు లేని లబ్ధిదారులు ఆధార్ కార్డు కొరకు అప్లై చేసుకోవాలని అలాగే గ్రామంలోని రేషన్ కార్డులు లేని ప్రజలు రేషన్ కార్డు కొరకు సచివాలయము నందు అప్లై చేసుకోవాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డులలో తప్పులు ఉంటే తప్పులను సరిచేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో నిత్య అన్నదానం

## - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం -రామనారాయణ రెడ్డి







కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 12

రాష్ట్రంలోని దేవాల4యాల్లో ప్రాదాన్యతా క్రమంలో నిత్య అన్నదానాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి రామనారాయణ రెడ్డి చెప్పారు. ఒంగోలులోని రంగారాయుడు చెరువు వద్ద రూ. 1.13 కోట్లతో నిర్మించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనరు కార్యాలయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా లతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రతి జిల్లాలోనూ దేవాదాయ శాఖకు సొంత కార్యాలయం ఉండాలన్నది ప్రభుత్వ నిర్ణయమన్నారు. ఈ మధ్యలోనే నెల్లూరులో ఒక కార్యాలయం ప్రారంభించామన్నారు. త్వరలో తిరుపతి జిల్లాలో రీజనల్ జాయింట్ కమిషనర్ కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ధూప దీప నైవేద్యాల కింద గత ప్రభుత్వ హయాంలో నెలకు రూ. 5000 ఉంటే ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం దాదాపు 5,600 దేవాలయాలకు నెలకు పదివేల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. మరొక 300 ఆలయాలకు ప్రతిపాదనలకు వచ్చాయని, వాటిని కూడా పరిశీలిస్తున్నామన్నారు. సీజీఏపి పథకం కింద ఆలయాల పునరుద్ధరణ కొరకు నిధులు మంజురు ప్రక్రియ కూడా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలు, శాసనసభ నియోజకవర్గాల నుంచి వచ్చినటువంటి వినతులను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా అభివృద్ధికి దూప దీప నైవేద్యాలకు నిధులు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటికీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రాంతాలవారిగా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ ను పరిగణలోకి తీసుకొని నిధులు ముజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 100 కోట్ల రూపాయలు ఆలయాల నిర్మాణం కోసం పునరుద్ధరణ కోసం కేటాయించడం జరుగుతుందన్నారు. వేద పండితులకు ఎన్నికల హామీల్లో ప్రకటించినట్టుగా సంభావన కింద ఒక్కొక్కరికి 3,000 రూపాయలు కింద మూడు సంవత్సరాలు పాటు ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుందని, ఆ ప్రక్రియ గత నెలలోనే ప్రారంభమైందన్నారు. ఆలయాల్లో ఉన్న అర్చకులకు 15 వేల రూపాయలు, ఆలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25వేల రూపాయలు ఇచ్చేందుకు ఇప్పటికీ మార్గదర్శకాలు జారీ చేశామని చెప్పారు. దేవాదాయ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైందన్నారు. ఆలయాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ప్రశాంత వాతావరణం కోసం చెట్లు నాటిస్తున్నామన్నారు. ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమం కూడా ఆగమపండితుల నిర్ణయం ప్రకారమే జరగాలన్నారు. దేవాదాయ శాఖ అధికారుల జోక్యం లేకుండా స్వామివారి నిత్య కార్యక్రమాలలో ఆగమ పండితులు తుది నిర్ణయం అంటూ ఆదేశాలు జారీ చేసినట్లు ముంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్. విజయ కుమార్,ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా అన్నమయ్య జయంతి వేడుకలు



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 12

తొలి తెలుగు వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య 617వ జయంతి వేడుకలు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో కొలువై ఉన్న శ్రీ అన్నమయ్య విగ్రహ సన్నిధి లో అత్యంత వైభవంగా జరిగినది. తొలుత ఆలయ అర్చకులు సాయి దినేష్ ఆధ్వర్యంలో స్వామి వారి కి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ. మురళీ కృష్ణ మాట్లాడుతూ అన్నమయ్య 32వేల సంకీర్తనలు లలిత సుమధురమై ప్రజలలో భక్తి భావన తో పాటు సామాజిక దార్శనికతను అందించాయి అని శ్లాఘించారు. ఈ సందర్భంగా భరత మాత కు ఆపరేషన్ సింధూర్ ద్వారా విజయం ను అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్ర ర సం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ కలియుగ దైవ మైన శ్రీ వెంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనలు రచించిన అన్నమయ్య కీర్తనలు నైతిక విలువలు కలిగి నేటి సమాజానికి మార్గ నిర్దేశం చేస్తున్నవని పేర్కొన్నారు. భక్త రామదాసు, త్యాగరాజు వంటి వారు తమ భక్తి భావన కీర్తన కృతులతో రామభక్తి సామ్రాజ్యం ను అందించినారన్నారు. జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు తూనుగుంట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. సనాతన హైందవ ధర్మం పరిరక్షణ లో టి టి డి సేవలు అనన్య సామాన్యమన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం భరత మాత సైనిక శక్తికి నిదర్శనం అని శ్లాఘించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నమయ్య సామూహిక గలార్చన సంగీత విభావరి లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు మా మూర్తి,

ఆకుల శ్రీను, ఓ వీ యస్ ప్రసాద్, డి. ప్రసన్న కుమారి, పి. జానకి రామ్, గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినది.

# మూగ జీవాల పట్ల కారుణ్య దృష్టి అవసరం

## - జనసేన నాయకులు రవిశంకర్

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 12

మూగ జీవాలకు దాహార్తి తీరేందుకు నీటితొట్టెలు సీజర్ రెస్క్యూ అండ్ కేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో భవాని నమకాల (యూఎస్ఏ) వారి ఆర్థిక సహకారంతో ఒంగోలులోని హౌసింగ్ బోర్డ్ లో శక్తి సదన్ ముందు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని భవాని నమకాల వారి సహకారంతో ప్రముఖ జంతు ప్రేమికుడు జగన్నాథం విష్ణువర్ధన్ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రవి ప్రియ మాల్ అధినేత జనసేన నాయకులు రవిశంకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నీటి తొట్టెలను నీటితో నింపి మూగజీవాల దాహార్తి తీరేందుకు శ్రీకారం పలికారు. రవి శంకర్ మాట్లాడుతూ మనుషులైతే ఏదైనా అడగగలరు కానీ జంతువులు నోరు తెచ్చి వాటి దాహాన్ని చెప్పలేవు కనుక మనమే వాటి పట్ల దయతో ఇలాంటి వి ఏర్పాటు చేయాలని, అందుకు ముందుకు వచ్చిన విష్ణువర్ధన్ ని వారికి సహకరించిన మహిళా నాయకురాలు రచయిత్రి తేళ్ళ అరుణ ని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం(నరసం) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ, హెల్ప ఫర్ యానిమల్స్ సొసైటీ అధ్యక్షులు అరుణ సికిందర్, జంతు ప్రేమికురాలు బిందు, మహిళాభ్యుదయ సమితి కోశాధికారి బీరం అరుణ, హరి శంకర్ ,ప్రభు కుమారి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

కందుకూరు పెన్ పవర్, మే 12

రైతులను ప్రభుత్వం ఆదుకొని గిట్టుబాటు ధరలను కల్పించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు. ఈ సమావేశంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో మిర్చి, పొగాకు, మామిడి ఎక్కువగా సాగు చేయబడుతుందని, కానీ అకాల వర్షాల వల్ల, ఇతర వాతావరణ పరిస్థితులు వల్ల పంట ఉత్పత్తి ఖర్చు భారీగా పెరగడం, సిండికేట్ల వల్ల కొనుగోలు రేట్లు భారీగా తగ్గడం వల్ల సంబంధిత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.గత 5 సంవత్సరాల కంటే ప్రస్తుతం కొనుగోలు రేట్లు భారీగా తగ్గాయని, అలాగే ఒక ఎకరా మిర్చి సాగు వల్ల షుమారు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు రైతులు నష్టపోయారని, అందువల్ల కొంత మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు తెలియజేశారు. ఈ విధమైన నష్టాల వల్ల ఇటీవల బాపట్ల జిల్లా, పర్చూరు మండలంలోని వీరన్న పాలెం గ్రామము నకు చెందిన ఉప్పుటూరి సాంబశివరావు అనే రైతు చేసిన 10 లక్షలు అప్పు తీర్చలేక, 5 ఎకరాల్లో సాగుచేసిన పొగాకు కొనుగోలు చెయ్యకపోవడం వల్ల ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే, ఇంకొల్లు



మండలం లోని దుద్దుకూరు గ్రామము నకు చెందిన బిల్లా శ్యామ్సన్ అనే రైతు తన పొగాకు కొనుగోళ్లు జరగకపోవడం వల్ల ఆత్మహత్యా ప్రయత్నం చేసి ప్రస్తుతము హాస్పిటల్ లో ఉన్నారని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు తెలియజేశారు. ఈ విధమైన పరిస్థితులను పరిశీలించి రైతులు అందరికీ మేలు జరిగే విధంగా అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఇంచార్జి మంత్రి ని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు.

# పొగాకు రైతుల్ని బయ్యర్లు ఆదుకోవాలి

– లాభ, నష్టాలతో సంబంధం లేకుండా పొగాకు కొనుగోళ్లు చేయాలి

– ప్రతి కంపెనీ దామాషా ప్రకారం ఆక్షన్ లో గ్రేడ్ 2,3 పొగాకు కొనాలి –ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

సరైన డిమాండ్ తో పాటు గిట్టుబాటు ధరలు లేక కష్టాల్లో ఉన్న పొగాకు రైతుల్ని బయ్యర్లు ఆదుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. పొగాకు రైతుల సమస్యలపై ఒంగోలు కలెక్టరేట్ లో సోమవారం సమావేశం నిర్వహించారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామితో పాటు జిల్లా కలెక్టర్, ఐటీసీ ఛైర్మన్, ఈడీ, పలువురు ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన వివిధ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. గత రెండు, మూడు సంవత్సరాలుగా పొగాకు కొనుగోలు చేసిన బయ్యర్లు, కంపెనీలు ఎంతో లాభ పడ్డాయని తెలిపారు. ఆ సమయంలో రైతులకు కూడా పొగాకు పంట లాభాలు తెచ్చి పెట్టిందన్నారు. లాభాలు వచ్చినప్పుడు అందరూ కలసి పంచుకున్నట్లే... ప్రస్తుత పరిస్థితుల్లో బయ్యర్లు, వ్యాపారులు ముందుకు వచ్చి పొగాకు రైతుల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బ్రెజిల్, జింబాబ్వే వంటి దేశాల్లో పొగాకు అధిక దిగుబడి రావడంతో, అంతర్జాతీయ మార్కెట్ లో పొగాకుకు కొంతమేర డిమాండ్ తగ్గిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 160, 170 మిలియన్ టన్నులు పొగాకు దిగుబడి రావాల్సి ఉన్నా.. దేశంలోనూ 240 మిలియన్ టన్నుల పంట వచ్చిందని వివరించారు. దీనితో పొగాకు రైతులకు కొంత మేర ఇబ్బంది కలిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమయంలో రైతుల్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేడ్ 1 కొనుగోళ్లకు ముందుకు వచ్చిన బయ్యర్లు గ్రేడ్ 2, 3 రకాలను కూడా కొనుగోలు చేయాల్సిందేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అధిక ఉత్పత్తి పేరుతో పొగాకు ధరల్ని తగ్గించడం మంచి పద్ధతి కాదన్నారు. లాభ, నష్టాలను బేరీజు వేసుకోకుండా.. ప్రతి కంపెనీ విధిగా ఆక్షన్ లో పాల్గొని అన్ని రకాల పొగాకును దామాషా ప్రకారం కొనుగోలు చేసి రైతులలో ఆందోళన తగ్గించి వారికి మేలు చేయాలని సూచించారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం కలుగకుండా చూడాల్సిన బాధ్యత బయ్యర్లు, వ్యాపారులపై ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఎడ్లపాడు రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా

### తహసిల్దార్ కు వినతి అందజేత



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 12:**

ఎడ్లపాడు: నల్ల బర్లి పొగాకు రైతులు సోమవారం గిట్టుబాటు ధర కోసం ఎడ్లపాడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా రైతులు నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తపరిచారు. కంపెనీలు, ప్రభుత్వం నాణ్యత పేరుతో దిగుబడులను తిరస్కరిస్తూ, ప్రైవేట్ వ్యాపారులకు సైతం విక్రయించనీయకుండా చేస్తున్న చర్యలను నిరసిస్తూ రైతులు తీవ్రంగా విమర్శించారు. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నాయి. రైతులకు న్యాయం జరిగే వరకు తమ సంఘాలు భరోసాగా వెన్నంటే ఉంటాయని ఆయా సంఘాల నాయకులు హామీ ఇచ్చారు. గత రెండేళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెట్టుబడి, శ్రమకు సరైన లాభం లేని పరిస్థితులను నాయకులు వివరించారు. ఈ సందర్భంగా నల్లమడ రైతు సంఘం నాయకుడు డా. కొల్లా రాజమోహన్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దాసరి వరహాలు, తదితరులు మాట్లాడుతూ, "రైతన్న కష్టాన్ని గాలికొదులుతున్న ప్రభుత్వం తక్షణమే స్పందించి నల్ల బర్లి పట్ల స్పష్టమైన మద్దతు ధర నిర్ణయించాలి" అని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర రూ 15 తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలో 5 ఎకరాలు ఈ ఏడాది పొగాకు సాగు అయిందన్నారు సాగు చేసిన వారంతా చిన్న సన్న కారు రైతులేనని కనీసం తమ పండించిన పొగాకును భద్రపరుచుకునేందుకు కూడా అవకాశం లేక పంట పొలాల్లోనే ఉంచుకోవాల్సిన దుస్థితిలో ఉన్నారన్నారు. బర్లి రకాన్ని బోర్డులో చేర్చాలని, కంపెనీలు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని లేకుంటే ప్రభుత్వాలే వాటిని కొనాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళన దశల వారిదిగా ఉధృతం చేస్తామని నాయకులు రైతులు హెచ్చరించారు. ఆందోళన అనంతరం రైతులు తమ సమస్యలు, డిమాండ్లు పేర్కొన్న వినతిపత్రాన్ని తహసిల్దార్ జెట్టి విజయశ్రీకి అందజేశారు. దీనిని ప్రభుత్వానికి పంపి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు పొగాకు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే









**చీరాల,పెన్ పవర్,మే 12**

చీరాల మండలం గవినివారిపాలెం గ్రామంలో సోమవారం ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పాల్గొని వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు(పండు), ఏఎంసీ ఛైర్మన్ జనార్ధన్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బౌద్ధ పంచశీల సూత్రాలు

# అందరూ పాటించాలి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

గౌతమ బుద్ధుని పంచశీల సూత్రాలను పౌరసమాజానికి తెలియజేయు బాధ్యత బౌద్ధ సంఘాలు నెలవేర్చాలని, తద్వారా సమాజంలో నేర ప్రవృత్తి తగ్గించ వచ్చని ప్రకాశం జిల్లా ఎడిషనల్ ఎస్.పి అశోక్ బాబు అన్నారు. బౌద్ధ నాయకులు అధికారులతో సంబంధాలు కలిగి ఉండాలి అన్నారు. సోమవారం ఒంగోలు నిర్మల నగర్ పార్కు వద్ద బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన 2568వ బుద్ధ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతికి బుద్ధుని ధర్మమే శరణ్యం అని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ వైద్యకళాశాల ప్రొఫెసర్ డా. సుధాకరబాబు మాట్లాడుతూ బోధిసత్వ డా.అంబేద్కర్ అందించిన బౌద్ధ ధర్మ సంస్కృతిని ప్రజలు ఆచరించితే అసమానతలు లేని జ్ఞానవంత మైన భారతదేశం తయారవుతుందని అన్నారు. విశ్రాంత మాతా శిశు సంక్షేమ శాఖ ఎడిషనల్ డైరెక్టర్ కరణం రాఘవరావు మాట్లాడుతూ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన ప్రపంచ దేశాలు అభివృద్ధిని సాధిస్తున్నాయని, ఇప్పటికైనా భారతీయులు మేలుకుని కులత్వాన్ని, మూఢనమ్మకాలు విడనాడి బౌద్ధ ధర్మ జ్ఞానాన్ని స్వీకరించాలని అన్నారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఒంగోలు లాయరు పేట సాయిబాబా గుడి నుండి నిర్మల నగరు పార్కు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు, ఓ.పి.డి.ఆర్ రాష్ట్ర నాయకులు చావలి సుధాకరరావు, ఎలక్ట్రికల్ ఎ.డి సి.హెచ్. సుధీర్ బాబు, మాజీ సైనికుడు ఎస్.మోహనరావు, గిరిజన నాయకులు పి.సత్యం, రెడ్ స్టార్ నాయకులు బి.సుబ్బారావు, బి.ఎస్.పి నాయకులు టి.వెంకటస్వామి, ఐ.ఎల్.పి నాయకులు డి.సుందరం, కె.ఎన్.పి.ఎస్ నాయకులు జార్జి, అంకయ్య, బి.సి నాయకులు జి.మస్తానరావు, లక్ష్మి నారాయణ, విశ్రాంత సబ్ కలెక్టర్ , జె.వి.వి నాయకులు రంగారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారులు పి.మోహనరావు, జి.నాగేశ్వరరావు, నిర్మల నగరు పార్కు అభివృద్ధి కమిటి నాయకులు గోపాలరెడ్డి, ఎ.న్.జి.ఒ నాయకులు మాధవి,కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.



## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నీటి సమస్యకు చెక్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే12 :**

ఎడ్లపాడు: మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట పంచాయతీ బున్నీనగర్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యాన జరిగిన సేవా కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ ఛైర్మన్ ప్రేమలత హాజరయ్యారు. సోమవారం కాలనీ వాసులకు నీటి సమస్యకు పరిష్కారంగా అసిస్ట్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను ప్రేమలత ప్రారంభించారు. అనంతరం క్లబ్ బ్రాండింగ్‌లో భాగంగా ఇన్నర్‌వీల్ క్లబ్ చిహ్నాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సమాజ సేవ..పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ పనిచేస్తుందని ప్రేమలత పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పన, మహిళాభివృద్ధి కోసం క్లబ్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాల విస్తరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో దాతలు జాస్తి ప్రమీల, మద్ది లలిత, డాక్టర్ గట్టు రంగారావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ జయశ్రీ, డిస్ట్రిక్ట్ ఎడిటర్ సుభాషిణి, పీడీఎస్ కోలా విజయలక్ష్మి, క్లబ్ సెక్రటరీ నార్నే జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ టి రమాదేవి, సభ్యులు భారతీ, ఎం పద్మావతి, జి రత్న తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఆంగ్ల అధ్యాపకులు రాజేష్ పేర్లిజ

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 12:**



కర్లపాలెం మండలం మార్పుచెన్నాయివారిపాలెంకు చెందిన రాజేష్ పేర్లీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆంగ్ల విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. "పేయిత్ జస్టిస్– సోషియో – పొలిటికల్ రిఫార్మ్స్ – ఏ కంపారిటివ్ స్టడీ ఆఫ్ మార్టిన్ అండ్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ అనే అంశంపై పార్మర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ పటెటి పర్యవేక్షణలో అధ్యాయనం చేశారు. వర్సిటీ రీసెర్చ్ సెల్ కో–ఆర్డినేటర్ ఆచార్య పి.సుధాకర్ రాజేష్ కు పీ హెచ్ డి ప్రధానం చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య బి. కరుణ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ , వివిధ విభాగాల ఆచార్యులు, పలువురు ప్రముఖులు రాజేష్ పేర్లిని అభినందించారు. రాజేష్ పేర్లి ప్రస్తుతం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల గుంటూరులో ఆంగ్ల అధ్యాపకునిగా పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా యాజమాన్యం అధ్యాపక బృందం అభినంధనలు తెలియజేశారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఇంటూరి

**ఆపరేషన్ సింధూర్ లో కాశ్మీర్ సరిహద్దుల్లో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కు నివాళి**





కందుకూరు పెన్ పవర్, మే 12:

ఒంగోలు ప్రకాశం భవన్ పి.జి.ఆర్.ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జరిగిన ప్రకాశం జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి సహచర శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా సమీక్ష సమావేశానికి ముందు ఆపరేషన్ సింధూర్ లో కాశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అమరవీరుడైన వీర జవాన్ మురళి నాయక్ జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రి సహచర శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు తో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు.

## వైసీపీ కార్యాలయంలో చెలరేగిన మంటలు

**కందుకూరు పెన్ పవర్, మే 12**

పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగి పందిరి దగ్ధమైంది. దీంతో మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అక్కడున్న కొందరు వెంటనే స్పందించి పందిరి కింద ఉన్న కార్లు బయటకు తీయడంతో ఎలాంటి నష్టం జరగలేదు. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన విషయాన్ని వెంటనే మాజీ ఎమ్మెల్యే, వైకాపా కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కు జరిగిన విషయాన్ని నాయకులు తెలియపరిచారు.



# జిల్లాలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అభినందనీయం

**- రాష్ట్ర మంత్రులు డా.డోలా, గొట్టిపాటి - ఘనంగా శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం**
















**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఒంగోలుకు సమీపంలోని ఏడుగుండ్ల పాడు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్న కోచింగ్ సెంటర్ తో ప్రారంభమైన రవికుమార్ నేడు మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే స్థాయికి అంచలంచెలుగా ఎదగటం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు రవికుమార్ చొరవ చూపాలని కోరారు. కళాశాలలో సీటు తాము రికమండేషన్ లెటర్ ఇచ్చే స్థాయికి కళాశాల ఎదగాలని కోరారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాలో తొలి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం పట్ల తనకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా విద్యకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేయాలని రవికుమార్ ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా విద్యను ప్రోత్సహిస్తున్నారు అన్నారు. అలాగే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోకి అత్యున్నత యూనివర్సిటీని తీసుకువచ్చి విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించడం ఆనందదాయకమన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ 1995లో చిన్న కోచింగ్ సెంటర్ తో ప్రారంభమైన రవికుమార్ ఎంతో కష్టపడి నేడు మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయటం మంచి పరిణామం అన్నారు. కేజీ నుండి జూనియర్ కళాశాలలో, డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటుగా మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు. నేడు ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందు ఉన్నారన్నారు. విదేశాలలో ఒంటరిగా విద్యను అభ్యసించటం తో పాటుగా, మహిళలు ఉద్యోగాలు కూడా చేస్తున్నారని తెలిపారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల అతి త్వరలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం ఆహ్వానించ తగ్గ విషయం అన్నారు. ఇప్పటికే పలువురు మహిళలు ఉన్నత విద్య కోసం సుదూర ప్రాంతాలకు పోయి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల జీవితాలలో మంచి వెలుగులు ప్రసాదించేందుకు రవికుమార్ కృషి చేయాలని కోరారు. ఏపీ మారిటైమ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ గోరంట్ల రవికుమార్ కష్టంతో అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. పేద విద్యార్థులకు తన వంతు సహకారం ఎల్లవేళలా రవికుమార్ అందిస్తారని పేర్కొన్నారు. కొండేపి నియోజకవర్గం నుండి పేద విద్యార్థులను పంపితే వారికి ఫీజులలో రాయితీస్తూ పేదల విద్యకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న వ్యక్తి రవికుమార్ అన్నారు. ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న గోరంట్ల రవికుమార్ నుండి మహిళా ఇంజనీరింగ్ కళాశాల రూపుదిద్దుకోవటం ఎంతో ఆనందం అన్నారు. డిగ్రీ విద్యార్థులకు ప్లేస్మెంట్లలో ఎక్కువ ఉద్యోగాలు అందించిన రవికుమార్, ఇంజనీరింగ్ విద్యలో కూడా అదే వరవడి కొనసాగించాలని ఆకాంక్షించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ శ్రీ హర్షిణి విద్యాసంస్థలు అంటే నమ్మకానికి మారుపేరు అని, ఇంజనీరింగ్ విద్యలో కూడా విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకానికి అనుకూలంగా మంచి విద్యతోపాటు, ఉద్యోగాలు దక్కేలా రవికుమార్ పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి ముందుగా ఒంగోలు ఎంపీ బాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరై శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తున్న గోరింట్ల రవికుమార్ ను అభినందించారు. అనంతరం కళాశాల బ్రోచర్ ను, కళాశాల పర్మిషన్ లెటర్ ను అతిధుల చేతుల మీదగా ఆవిష్కరించారు. ముందుగా అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిగినది. కళాశాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రులు ఆవిష్కరించగా, ప్రత్యేక పూజలను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రవికుమార్ దంపతులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్లు డాక్టర్ గోరంట్ల హర్షిణి, గోరంట్ల వెంకట హర్షిత, విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా...

# ఎమ్మెల్యే ఏలూరి అడుగులు

**సురక్షిత నీరందించేలా ప్రటిష్ట ప్రణాళిక**

**ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఫిల్టర్ బెడ్లకు మహర్దశ**

**ప్రణాళికాబద్ధంగా మంచినీటి పనులకు ప్రాధాన్యత**

**జలజీవన్ మిషన్ కింద రూ.39.46 కోట్లు**

**డిస్టిక్ మినరల్ ఫండ్ కింద రూ.1.94 కోట్లు**

**అనంతవరం,పోలూరుకు మరో రూ.20 లక్షలు**

**సంస్థల సహకారంతో చెరువుల అభివృద్ధికి**

**ఎమ్మెల్యే ఏలూరి చొరవ**

**వైసీపీలో గత ఐదేళ్లు ప్రజలకు తప్పని నీటి కష్టాలు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 12**

పర్చూరు నియోజకవర్గంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అడుగులు వేస్తున్నారు. భవిష్యత్తులో ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. నీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రభుత్వం సహకారంతో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సుమారు 40 కోట్ల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ద్వారా నీటి సరఫరా చేసేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రణాళికలు చేపట్టారు.ఆ అలాగే జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో డిస్టిక్ మినరల్ ఫండ్ కింద రూ 1.94 లక్షలను నిధులు విడుదల చేయించారు. అలాగే తీవ్ర నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న యద్దనపూడి మండలంలోని అనంతవరం, పోలూరు గ్రామాలలో 20 లక్షల వ్యయంతో ఫిల్టర్ బెడ్ ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసేలా ఎఫర్ట్ ,బాలవికాస్ సాంఘిక సేవా సంస్థ ఫిలిప్ ముర్రిస్ ఇంటర్నేషనల్ గాడ్ ఫ్రెరీ ఫిలిప్స్ ఇండియా సహకారంతో మంచినీటి చెరువును అభివృద్ధి చేశారు.

**డి ఎఫ్ ఎం నిధులు ఇలా....**

ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి పర్చూరు నియోజకవర్గానికి డిస్టిక్ మినరల్ ఫండ్ కింద రూ 1.94 లక్షల ను విడుదల చేశారు. దీంతో పర్చూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఫిల్టర్ బెడ్లకు మహర్దశ పట్టనుంది. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా చిన్నగంజాం మండలంలో సంతరావురుకు రూ 13.50 లక్షలు, ఇంకొల్లు మండల పరిధిలోని ఇంకొల్లు పిడబ్ల్యూఎస్ స్కీంకు 21 లక్షలు, భీమవరం పీడబ్ల్యూ స్కీంకు 8 లక్షలు, పావులూరు పిడబ్ల్యూఎస్ స్కీంకు 8.50 లక్షలు, కారంచేడు మండలంలోని నాయుడు వారి పాలెం పీడబ్ల్యూఎస్ స్కీంకు 10 లక్షలు, పోతినవారిపాలెం పిడబ్ల్యుఎస్ స్కీంకు 10 లక్షలు, అలాగే కారంచేడు మండల పరిధిలో మరో 10 లక్షలు, మార్టూరు మండల పరిధిలోని మార్టూరు పిడబ్ల్యూఎస్ స్కీంకు 30 లక్షలు, పర్చూరు మండల పరిధిలోని నాగులపాలెం పిడబ్ల్యూఎస్ స్కీంకు 8.50 లక్షలు పర్చూరు పిడబ్ల్యూఎస్ స్కీంకు 12.50 లక్షలు, అన్నంబోట్ల వారి పాలెం పీడబ్ల్యూఎస్ స్కీంకు 30 లక్షలు, కొల్లవారిపాలెం పిడబ్ల్యూఎస్ స్కీంకు ఐదు లక్షలు యద్దనపూడి మండలం తనుబొద్దు వారి పాలెం సిపిడబ్ల్యు స్కీంకు 27 లక్షలు మంజూరు చేయించారు.

**గత ఐదేళ్లు... నీటి కష్టాలే...**

వైసిపి ప్రభుత్వం హయాంలో గత ఐదేళ్లు పర్చూరు నియోజకవర్గ ప్రజలు సురక్షితమైన మంచినీరు లభించక నీటి కష్టాలు ఎదుర్కొన్నారు. ఎన్ఎస్పి నీటి విడుదలలో ప్రణాళిక లేకపోవడం చెరువులను నీరు లేక ఎండిపోవడం గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. మంచినీటి ఫిల్టర్ బెడ్లు ఏళ్లతరబడి అభివృద్ధికి ఆధునికరణకు నోచుకో పోవడం వల్ల ప్రజలకు మంచినీటి కష్టాలు తప్పలేదు. ఎమ్మెల్యే ఏలూరి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రణాళికా బద్ధంగా గ్రామ త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులకు శ్రీకారం చుట్టారు. నీటి ఎద్దడి అధికంగా ఉన్న గ్రామాలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. గత ఐదేళ్లు వైసిపి అధికారంలో అనంతవరం గ్రామం మంచినీటి కష్టాలను చవిచూసింది. ఫిల్టర్ బెడ్ ఆధునికరణకు నోచుకోకపోవడం వల్ల ప్రజలు దుర్వాసన వెదజల్లిన నీటితో కాలం గడిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి ఫిల్టర్ బెడ్ ఆధునికరణ కోసం డిఎంఎఫ్ నిధులు రూ.10 లక్షలు విడుదల చేయించారు. అలాగే స్వచ్ఛంద సంస్థల సహకారంతో చెరువు అభివృద్ధికి చర్యలు చేపట్టారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## 100 పడకల ఆసుపత్రికి సూపర్డెంట్‌గా డాక్టర్ శ్రీనివాసరావు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 12:**
100 పడకల ఆసుపత్రికి నూతనంగా సూపర్డెంట్ గా నియమితులు అయిన డాక్టర్ శ్రీనివాసరావు ఈరోజు మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆసుపత్రికి తరచుగా ఆసుపత్రి యొక్క స్థితి గతులు తెలుసుకొని డాక్టర్స్ కి , స్టాఫ్ కి ఉన్న సిబ్బంది కి వచ్చే పేషెంట్లు, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ అవసరం అయిన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అలానే ఆసుపత్రికి అవసరం అయిన స్టాఫ్ మరియు వైద్య పరికరాలు గురించి పై అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే అందజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరెస్టులు సక్రమమా....

# చట్టప్రకారం ఇప్పుడు చేసేవి అక్రమమా? : టీడీపీనేతలు

**జగన్ హాయాంలో టీడీపీనేతల అరెస్ట్ లన్నీ చట్టప్రకారమే జరిగాయా రజనీ?**

**టీడీపీ బీసీనేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడిపై తప్పుడు కేసులు పెట్టినప్పుడు రజనీ ఎందుకు మాట్లాడలేదు?**

**వాటర్ ప్లాంట్ ప్రారంభానికి వెళ్లిన ప్రత్తిపాటిని అడ్డుకొని, ఆయనపై తప్పుడు కేసులు పెట్టించినప్పుడు రజనీకి చట్టం గుర్తురాలేదా?**

**మోసగాడు శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ తో రాష్ట్రమే ఆందోళనకు గురవుతుందన్నట్టు రజనీ వ్యవహరించింది**

**బీసీమహిళలనని చెప్పుకునే ఓసీ రజనీ. బీసీలపై ఆమెది కపటప్రేమ.**

**శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ పై వైసీపీనేతల వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి**

**తన దోపిడీ కోసం ప్రశాంతమైన చిలకలూరిపేటను రజనీ అరాచకాలు, ఫ్యాక్షన్ అడ్డాగా మార్చింది**

**చిలకలూరిపేట నియోజకవర్గంలో రజనీ చేసిన అవినీతి, ప్రజలకు చేసిన మంచిపై ఆమె బహిరంగ చర్చకు రావాలన్న టీడీపీనేతలు**




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 12:**
చిలకలూరిపేట: ఏ నోటీసులు ఇచ్చి గతంలో చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారో రజనీ చెప్పాలి : షేక్ కరిముల్లా (టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి) తప్పుడు పనులు చేసిన వారిని కాపాడేందుకు మాజీమంత్రి రజనీ ప్రయత్నించడం సిగ్గుచేటని, వైసీపీ ప్రభుత్వం గతంలో ఏ నిబంధనల ప్రకారం తప్పుచేయని టీడీపీ నేతల్ని అన్యాయంగా అరెస్ట్ చేసిందో రజనీ చెప్పాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా ప్రశ్నించారు. మాజీముఖ్యమంత్రి అని కూడా చూడకుండా చంద్రబాబు అరెస్ట్ సమయంలో వైసీపీ ఎంత నిరంకుశత్వంగా వ్యవహరించిందో రాష్ట్ర ప్రజానీకం చూసిందన్నారు. పల్నాడు జిల్లా ఆత్మకూరుకు వెళ్లకుండా చంద్రబాబును అడ్డుకొని ఆయన ఇంటి గేటుకు తాళాలు వేయించింది మీరు కాదా అని కరిముల్లా ప్రశ్నించారు. చిలకలూరిపేట నియోజకవర్గవ్యాప్తంగా ఎవరికి ఏ పని కావాలన్నా పర్సంటేజీలు వసూలు చేసిన ఘనత రజనీదని, ఆమె అవినీతి దాహానికి పోలీస్ శాఖ బలైందన్నారు. 5గురు సీ.ఐ లు ఏకంగా వీ,ఆర్ కు వెళ్లడమే అందుకు నిదర్శమని కరిముల్లా తెలిపారు. సొంత పార్టీకే తలనొప్పిగా మారిన రజనీ తీరు సహించలేకనే ఆమెను వైసీపీ అధిష్టానం గుంటూరుకు పంపిందన్నారు. ఆమె అవినీతి జాబితా చాంతాడును కూడా మించిపోతుందన్నారు.

**ప్రత్తిపాటి శరత్ ను అరెస్ట్ చేయించినప్పుడు రజనీకి నిబంధనలు గుర్తు రాలేదేం? : గంగా శ్రీనివాసరావు (మున్సిపల్ ఫ్లోర్ లీడర్)**

తన అక్రమ సంపాదనకు సహకరించిన వారిని పోలీసుల అరెస్ట్ చేయకుండా మాజీమంత్రి రజనీ వ్యవహరించిన తీరు సిగ్గుచేటని, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా గెలిచిన రజనీ.. తన కార్యకలాపాలకు వినియోగించుకున్న భవనానికి అద్దెకూడా కట్టలేదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు తెలిపారు. రాజకీయాలతో సంబంధంలేని ప్రత్తిపాటి శరత్ ను అన్యాయంగా అరెస్ట్ చేయించినప్పుడు రజనీకి నిబంధనలు ఎందుకు గుర్తురాలేదని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చిన సొంత పార్టీ ఎంపీపై రజనీ చేయించిన దాడి ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేదన్నారు. రజనీ తన హాయాంలో పేట నియోజకవర్గానికి చేసిన మంచిపై బహిరంగ చర్చకు రావాలని శ్రీనివాసరావు సూచించారు.

**రజనీ ఇప్పటికైనా తన తప్పులు ఒప్పుకుంటే ప్రజలు సంతోషిస్తారు : ముద్దన నాగేశ్వరరావు (యడ్లపాడు మాజీ మండలఅధ్యక్షులు)**

శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేస్తే రాష్ట్రమే ఆందోళనకు గురవుతుందన్నట్టుగా రజనీ వ్యవహరించిందని, ఆమె చేసిన అరాచకాలు..దోపిడీ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని యడ్లపాడు మాజీమండలాధ్యక్షులు నాగేశ్వరరావు తెలిపారు. తన హాయాంలో రజనీ కుల రాజకీయాలకు తెరలేపి పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టిందన్నారు. ఆమె ఇప్పటికైనా తన తప్పు తెలుసుకొని రాజకీయ సన్యాసం తీసుకుంటే ప్రజలు సంతోషిస్తారని, అలా కాకుండా జేబులు కొట్టేసినవారిని, మోసగాళ్లని కాపాడే ప్రయత్నం చేస్తే ఆమె తీవ్రంగా నష్టపోతుందన్నారు.

**అప్పులు చేసి ప్రజల్ని మోసం చేసి పారిపోయిన శ్రీకాంత్ రెడ్డి, రజనీ పంచన చేరాకే కోటీశ్వరుడు అయ్యాడు**
**ఎం.వీ.రత్నారెడ్డి (టీడీపీ నాయకులు)**

2019కి ముందు మానుకొండ శ్రీకాంత్ రెడ్డి ఎవరో నియోజకవర్గప్రజలకు తెలియదని, అప్పులు చేసి తన పొలం తాకట్టు పెట్టి యడ్లపాడులో ఒక సినిమా హాల్ నిర్వహిస్తూ వ్యాపారం పేరుతో ప్రజల్ని మోసగించాడని, అలాంటి వ్యక్తి తరువాత రజనీ పంచన చేరి కోటీశ్వరుడు అయ్యాడని టీడీపీ నాయకులు రత్నారెడ్డి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నెలలోనే తాకట్టులో ఉన్న తన పొలం విడిపించుకొని, భారీ భవనం కట్టించాడని అంతసొమ్ము అతనికి ఎలావచ్చిందో రజనీ చెప్పాలని రత్నారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీకాంత్ రెడ్డిని నమ్మి తాను డబ్బులు ఇచ్చి మోసపోయాయని, అతని అరెస్ట్ సమయంలో అతని బంధువు తనకు వీడియో కాల్ చేసి, తాను పెట్టిన కేసు వెనక్కు తీసుకోవాలని చెప్పాడన్నారు.

**టీడీపీ బీసీ నేతల్ని అన్యాయంగా అరెస్ట్ చేసినప్పుడు బీసీ నాయకురాలినని చెప్పుకునే రజనీ ఎందుకు స్పందించలేదు? : తుపాకుల అప్పారావు (రాష్ట్ర బీసీ నాయకులు)**

శ్రీకాంత్ రెడ్డిని పోలీసుల నుంచి రక్షించడానికి రజనీ గజకర్ణ,ఘోకర్ణ విద్యలు ప్రదర్శించిందని, బీసీ మహిళలనని చెప్పుకునే రజనీకి తాను మంత్రిగా ఉన్నప్పుడు బీసీలు గుర్తురాలేదా అని అప్పారావు ప్రశ్నించారు. టీడీపీ బీసీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడు, విజయ్, బుద్దావెంకన్నలపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడినప్పుడు రజనీ ఎక్కడుందన్నారు? రేపల్లెలో చిన్నారి అమరనాథ్ గౌడ్ ను అతికిరాతకంగా వైసీపీ వాళ్లు చంపినప్పుడు, నందం సుబ్బయ్యను హత్యచేసినప్పుడు, వేలమంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టినప్పుడు రజనీ ఆనాడు వైసీపీప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని అప్పారావు నిలదీశారు. రజనీ బీసీ కారని, బీసీనని చెప్పుకునే ఓసీఅని, బీసీలపై ఆమెది కపటప్రేమని, వెనుకబడిన వర్గాల ప్రజలు ఆమె మాటలు నమ్మరని అప్పారావు తెలిపారు.

**తాను చేయించింది తప్పు కానప్పుడు ఇప్పుడు జరిగింది తప్పెలా అయిందో రజనీ చెప్పాలి :**
**నెల్లూరి సదాశివరావు (నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త)**

శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు రజనీకి మద్ధతుగా వైసీపీనేతలు మాట్లాడిన మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తన దోపిడీకోసం ప్రశాంతంగా ఉండే చిలకలూరిపేటను రజనీ అరాచకాలు, దుర్మార్గాలు, ఫ్యాక్షనిజానికి నిలయంగా మార్చిందని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సదాశివరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా రజనీ... వైసీపీ నేతలు మాట్లాడారని, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ను హైదరాబాద్ విమానాశ్రయంలో ఎలా అరెస్ట్ చేయించారో, విజయవాడలో ఎన్ని స్లేషన్లు తిప్పి వేధించారో రజనీ మర్చిపోయినా, నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదన్నారు. అప్పుడు తప్పు కానిది, ఇప్పుడు తప్పెలా అయిందో రజనీ, ఆమెకు మద్ధతు పలికిన వైసీపీనేతలు చెప్పాలని సదాశివరావు డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించే వాటర్ ప్లాంట్ పున:ప్రారంభానికి వెళ్లిన మాజీమంత్రి ప్రత్తిపాటిపై పోలీసులతో చేయించిన దాష్టీకంపై రజనీ సమాధానం చెప్పాలన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు రూ.5 కోట్ల వ్యయంతో ప్రత్తిపాటి ప్రారంభించిన వాటర్ ప్లాంట్ ను రజనీ కావాలనే పాడు పెట్టించారని, తిరిగి రూ.60లక్షల సొంత నిధులతో దాన్ని బాగుచేసి ప్రారంభించడానికి వెళ్లిన మాజీమంత్రి ప్రత్తిపాటిని అడ్డుకొని, ఆయనపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించింది వాస్తవం కాదా అని, అలా చేయమని రజనీకి ఏం చట్టం చెప్పిందన్నారు. ఐ-టీడీపీ కో ఆర్డినేటర్ పిల్లికోటిని అన్యాయంగా అరెస్ట్ చేయించి, పోలీసులో చిత్రహింసలు పెట్టించి, పైశాచిక ఆనందం పొందింది రజనీ కాదా అని సదాశివరావు ప్రశ్నించారు. పవిత్ర పుణ్యక్షేత్రం కోటప్పకొండ తిరునాళ్లను కూడా రజనీ, ఆమె అనుచరులు రణక్షేత్రంగా మార్చి దౌర్జన్యాలకు తెగబడ్డారన్నారు. ఆనాడు రజనీ వ్యవహరించిన తీరుని, ఆమె చెప్పిందల్లా చేసిన పోలీసుల్ని ప్రశ్నించినందుకు ప్రత్తిపాటి, టీడీపీనేతలపై తప్పుడు కేసులు పెట్టమని ఏ చట్టం చెప్పిందని సదాశివరావు ప్రశ్నించారు. ఆనాడు తిరునాళ్ల ఘటనల్లో అరెస్ట్ చేసినవారిని కోర్టులో హాజరుపరచకుండా పోలీసులతో థర్డ్ డిగ్రీలు ప్రయోగించిన రజనీ, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని నేరస్తుడైన శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ ను అడ్డుకున్నారో చెప్పాలన్నారు.

## మాజీ మంత్రి విడదల రజిని అవినీతికి పాల్పడుతూ, అవినీతి పరులకు అండగా నిలిచారు

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 12:**
చిలకలూరిపేట: రాష్ట్ర మంత్రిగా పనిచేసి, చట్టాల పట్ల అవగాహన ఉండి, రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాల్సిన మాజీ మంత్రి విడదల రజిని ఇందుకు విరుద్దంగా వివిధ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసే క్రమంలో వ్యవహరించిన తీరు సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వివిధ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని తన వాహనంలో ఉంచుకొని, పోలీసులు అరెస్టు చేయటానికి వచ్చిన సమయంలో రాద్దాంతం చేసి, ముద్దాయిని అరెస్టు చేయనీయకుండా పోలీసు విధులను ఆటంకపరిచటమే కాకుండా ఏదో జరిగినట్లు సీన్ క్రియేట్ చేసి ప్రచార ప్రాపకాండకు తెరతీశారని మండి పడ్డారు. తన ఐదేళ్ల కాలంలో విడదల రజిని ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సొమ్మును దోచుకున్నారని, ఇదే రీతిలో తన అనుచరులు కూడా దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆమె చేస్తున్న అవినీతిని చూసి, తాము ఎందుకు చేయకుడదని మాజీ మంత్రి రజిని అనుచరులు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేశారని గుర్తు చేశారు. బయట వ్యక్తుల వద్ద అవినీతికి పాల్పడటమే కాకుండా రజిని అనుచరుడు మానుకొండ శ్రీకాంత్ రెడ్డి సొంతపార్టీ వారి వద్ద అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని మండి పడ్డారు. అంగన్‌వాడీల కోసం కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రక్ట్ ఇప్పిస్తానని అప్పట్లో ఆ పార్టీలో ఉన్న నాయకుడు రత్నారెడ్డి దగ్గరకూడా డబ్బులు వసూలు చేయడం, ఆ విషయాన్ని రజిని దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో లాభంలేదని రత్నారెడ్డిలాంటి అనేక మంది నాయకులు పార్టీని సైతం వీడారని గుర్తు చేశారు. తాను అవినీతికి పాల్పడి, తన అనుచరులను అవినీతిని ప్రోత్సహించటమే కాకుండా వారిని వెనుక వేసుకోరావడానికి సిగ్గులేదా.. అని ప్రశ్నించారు. ప్రతి విషయాన్ని తనకు అనుకూలంగా మార్చుకొనే సమర్ధత విడదల రజినిది అని బాలాజి వివరించారు. అవినీతికి పాల్పడిన ముద్దాయిని కాపాడటానికి ప్రయత్నించి పోలీసు విధులను ఆటంకపరిచి, ఆ తప్పును పోలీసుల మీదకు నెట్టడానికి రజిని అండ్ కో ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఈ విషయంలో వైసీపీ అధినాయకత్వం ఆమెను మందలించాల్సింది పోయి, రజినిని పరామర్శల పేరు తో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. పరామర్శకు వచ్చిన నాయకులు, మాజీ మంత్రి పేర్ని నాని తన విధి ప్రకారం నడుచుకున్న రూరల్ సీఐ సుబ్బానాయుడుపై వ్యక్తిగత విమర్శలకు దిగడం, ఆయన కుటుంబం గురించి మాట్లాడం, బ్లాక్‌మెయిల్ చేయడం సహించరానిదన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని సభ్యత సంస్కారం గురించి, చట్టం గురించి మాట్లాడటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. గత తమ పరిపాలనను ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. మరోవైపు తాను బీసీ మహిళనని పదేపదే చెప్పుకుంటున్న మాజీ మంత్రి విడదల రజిని తన పాలన కాలంలో బీసీలకు ఏం చేశారో చెప్పాలంటూ ప్రశ్నించారు. అవినీతి కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్న మాజీ మంత్రి విడదల రజిని అవినీతి పరులను వెంటేసుకు తిరగడం సహేతుకం కాదన్నారు. బెయిల్ ఇచ్చిన సందర్భంగా న్యాయమూర్తి విధించిన షరతులను రజిని తుంగలో తొక్కారని, అందువల్ల బెయిల్ రద్దు చేసి రజినిని అరెస్టు చేయాలని కోరారు. మరోవైపు పోలీసు విధులకు ఆటంకం కల్పించిన విడదల రజినిపై కేసు నమోదు చేసి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.

## భావ దేవుని మానస పుత్రుడు అన్నదాన ప్రభాకరుడు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 12:**
ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.బాపట్ల శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వార్ల 1432వ నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవం, సాయంత్రం రథోత్సవం పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన చేశారు.అయన ఆధ్వర్యంలో వరుసగా 17వ సంవత్సరం షుమారు 13000 మందికి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర



వర్మ రాజు భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, గురుస్వామి కోటికం సుబ్బారావు, బాబూ నాగేంద్ర, నెమలికంటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి

## ఆర్‌ఓ ఫణి కుమార్‌కి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం పార్టీ నాయకులు



**కావలి పెన్ పవర్ – మే 12**

కావలి చెరువు నుండి పట్టణంలో పాతఊరు మీదుగా వెళుతున్న పంట కాలవ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసులో ఆర్ఓ ఫణి కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కావలి చెరువు నుండి పట్టణంలో ఈ పంట కాలువ వెళుతుందని ముఖ్యంగా పాత ఊర్లో ఈ కాలవలో కాలువ పూడిపోయి దుర్వాసన వస్తున్నదని ఈ కాలువకు ఇరువైపులా నివాసముంటున్న ప్రజలు దుర్వాసన తో, దోమలతో పలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా కాలువపై ఉన్న సిమెంట్ రోడ్లు పగిలిపోయి అస్తవ్యస్తంగా ఉన్నాయని ఈ రోడ్ల గుండా ఉదయం రోజు ప్రజలు, విద్యార్థులు ద్విచక్ర వాహనదారులు వందల మంది రాకపోకలు సాగిస్తుంటారని మీరు ప్రతిరోజు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కాలువకు రెండువైపులా రక్షణ గోడలు ఎత్తుగా లేనందువలన కన్ను మూస్తే కాలవలో పడే ప్రమాదం ఉన్నదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం కల్పించుకొని ఈ కాలువ శుభ్రత రోడ్ల నిర్మాణం రక్షణ గోడల నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్, జి మధుసూదన్ రావు స్థానిక ప్రజలు ఎస్ మధు, కమలాకర్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

### టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్

# ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ




**కావలి పెన్ పవర్ – మే12**

నర్సింగ్ డే' సందర్భంగా పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు సోమవారం టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి చేతుల మీదుగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ తోట. వెంకటేశ్వర్లు తన నాన్న గారి జ్ఞాపకార్థం టి.వి.ఎస్. ట్రస్ట్ ను 2019 సంవత్సరంలో స్థాపించి నిరంతరము కావలి పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలునిర్వహించి నేడు హాస్పిటల్ నందు పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంచదగిన విషయమని అన్నారు. ట్రస్ట్ కి వారి యొక్క సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలియజేసినారు. టి. వి. ఎస్. ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 'ఫ్లోరెన్స్ నైటింగేల్' జన్మదినాన్ని 'అంతర్జాతీయ నర్సులు దినోత్సవం' గా జరుపుకుంటున్న సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్స్, నర్స్ ల ద్వారా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, నర్సులు సమాజానికి వెన్నుముక లాంటి వారిని, నర్సులు చేస్తున్న అలుపెరుగని కృషి వారి త్యాగాలను ఈ దినము మనం గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రపంచంలోని ప్రతి నర్సుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, సెక్రెటరి గాదిరెడ్డి. హరినాథ్, కావలి గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, డాక్టర్లు ప్రియాంక, లక్ష్మి, లోక్ సత్తా నాయకులు ఎం. మాలకొండారెడ్డి, ట్రస్ట్ శ్రేయోభిలాషులు పి.వి.ఎస్. సుధాకర్, దామిశెట్టి. బాలసురేంద్రనాథ్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం, అవయవదానం పై అవగాహనా కార్యక్రమం

## కళ్లను కాటికి పంపకండి - కబోధులకు ఇవ్వండి

**కావలి పెన్ పవర్- మే 12**

మనదేశంలోని అంధులలో దాదాపు 20 శాతం మంది కార్నియా లోపం గల అంధులు ఉన్నారని, చనిపోయిన వారి కార్నియా సేకరించి వారికి చూపు కల్పించవచ్చని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యురాలు, అభయం సేవా సంస్థ నిర్వాహకురాలు ఇలింద్ర శ్రీవాణి ఆధ్వర్యంలో, శ్రీ సత్యసాయి భజన మందిరంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాల సందర్భంగా నేత్ర, అవయవ దానాలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. 70 మంది కార్నియా అంధులకు ఒక్కరు మాత్రమే నేత్రదానం చేస్తున్నారని, 140 కోట్ల మందిలో ఒక శాతం నేత్రదానం చేసినా కార్నియా అంధులు ఉండరని అయన పేర్కొన్నారు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు, అవయవదానం, బ్రతికి ఉన్నప్పుడే కాలేయదానం, చనిపోయిన తరువాత భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయవచ్చని వివరించారు. ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ, నేత్రదానాన్ని



అందరూ ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15 మంది చనిపోయిన తరువాత నేత్రదానం చేయించిన కుటుంబసభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కొత్తూరు సత్యం, అభయం సేవాసంస్థ నిర్వాహకులు ఇలింద్ర వెంకటేశ్వర్లు ( ఇవియస్ ), నూనె రామమోహన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదన్ రావు, ఓరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్, మోడరన్ ఐ బ్యాంకు ప్రతినిధి జి సురేష్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు యస్ స్వర్ణలత, గ్రీన్ హాండ్స్ సంస్థ ప్రతినిధులు గాయత్రి, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ కార్యాలయానికి చేరుకున్న పుస్తకాలు



**కావలి పెన్ పవర్- మే 12**

కావలి పట్టణంలోని విద్య శాఖ కార్యాలయానికి 2025 విద్య సంవత్సరానికి సంబంధించి టెస్ట్ బుక్ లు, నోట్స్ లు, బెల్టు లు , వచ్చినట్లు ఎంఈఓ సిహెచ్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12వ తేదీన స్కూల్స్ ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా టెస్ట్ బుక్కులు 37,352 ,బెల్ట్ లు 6,917 ,నోట్స్ బుక్కులు 59,746 వచ్చినట్లు ఆయన తెలిపారు. షూస్, బ్యాగ్స్, యూనిఫామ్, రావాల్సి ఉందని అవి కూడా త్వరలో వస్తాయని అన్నారు.

## ముగిసిన పాండురంగ బ్రహ్మోత్సవాలు



**సీతారాంపురం పెన్ పవర్ –మే 12**

సీతారాంపురం పంచాయతీ పరిధిలోని నారాయణమ్మపేట సమీపంలో గల కావుకొండ సానులపై వెలసిన శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సీతారామపురం మత్స్యకారుల ఆధ్వర్యంలో జరిగిన పారవేట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు వారి ముక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భముగా పలు సాంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కొరిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం




**కావలిపెన్ పవర్ మే 12**

కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ ప్లాట్స్ దగ్గర ఉన్న కోరీడ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో జరుగుచున్న సేవా కార్యక్రమాలను ఇంకా విస్తరించేందుకు నలుమూలల సమస్త చేస్తున్న సేవను ఉపయోగపడే విధంగా ఉండాలని తెలియజేస్తూ సోమవారం కొరీడ్ సంస్థలో పని చేస్తున్న రూరల్ ప్రాంతాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, వాలంటీర్లు గ్రామాల్లో నిరక్షరాస్యులకు విద్యపై అవగాహన కల్పిస్తూ సమాజంలో గౌరవమైన జీవితాన్ని ఎలా జీవించాలి అధికారులతో ఎలా మాట్లాడాలని, చదువుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా బోధన సులభమైన పద్ధతులు త్వరగా అవగాహన పెంచేందుకు ఈ తరగతులు నిర్వహిస్తున్నారని, సంస్థ వ్యవస్థాపకులు రావేల జైపాల్ ఆధ్వర్యంలో అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పేదలకు ఈ సమస్త అన్ని విధాలుగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఎవరైనా పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే ఈ జరుగుచున్న అవగాహన కార్యక్రమానికి హాజరై విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరీ డ్ సూపర్వైజర్ దంతం సునీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యూపీలో డిఫెన్స్ కారిడార్

**లక్నో, మే 12, పెన్ పవర్:** భారత్%-%పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌లలో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించబడుతోంది.లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది.శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది.బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన %చీూ% మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బలం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290%-%400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200%-%300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారత్ - పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్ఠం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది. స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

# ఆర్థిక కష్టాల్లో పాకిస్తాన్


**లాహోర్, మే 12, పెన్ పవర్:**ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియాను మనం ప్రతిరోజూ ఉపయోగిస్తాం. కానీ భారతదేశంలో ఇంటర్నెట్ చాలా చౌకగా లభిస్తుంది. అదే మన పొరుగు దేశం పాకిస్తాన్‌లో రెండింతల ధర పలుకుతుంది. ఆశ్చర్యంగా ఉంది కదూ? మరి పాకిస్తాన్‌లో ఇంటర్నెట్ ఎంత ఖరీదైనదో, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వాడటానికి ఎంత ఖర్చవుతుందో వివరంగా తెలుసుకుందాం.పాకిస్తాన్‌లో 1 %+దీ% ఇంటర్నెట్ డేటా సగటు ధర దాదాపు రూ.30. అదే భారతదేశంలో ఈ డేటా రూ.12-రూ.14కి లభిస్తుంది. అంటే పాకిస్తాన్‌లోని ప్రజలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్‌లను ఉపయోగించడానికి భారతదేశం కంటే రెండింతల కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు.పాకిస్తాన్‌లో ప్రతి ఒక్కరూ రోజుకు 1 %+దీ% డేటాను ఉపయోగిస్తే నెలకు వారికి దాదాపు రూ.900 వరకు ఖర్చు అవుతుంది. అదే భారతదేశంలో ఈ ఖర్చు రూ.300-రూ.400లో ముగుస్తుంది. దీని కారణంగా పాకిస్తాన్‌లోని ప్రజలు సోషల్ మీడియా, వీడియో యాప్‌లను కొంచెం ఆలోచించి వాడుకుంటారు.భారతదేశమే కాకుండా, బంగ్లాదేశ్ కూడా పాకిస్తాన్ కంటే చౌకగా ఉంది. బంగ్లాదేశ్‌లో 1 %+దీ% డేటా ధర దాదాపు రూ.26, ఇది పాకిస్తాన్ కంటే రూ.4 తక్కువ. దీని అర్థం దక్షిణ ఆసియాలో పాకిస్తాన్ అత్యంత ఖరీదైన ఇంటర్నెట్ ఉన్న దేశాలలో ఒకటి.పాకిస్తాన్‌లో ఖరీదైన ఇంటర్నెట్ ప్రభావం అక్కడి ప్రజలపై స్పష్టంగా కనిపిస్తుంది.



అక్కడి చాలా మంది యువకులు ఆన్‌లైన్ క్లాసులు, ఫ్రీలాన్సింగ్ లేదా డిజిటల్ మార్కెటింగ్ వంటి పనులకు దూరంగా ఉంటున్నారు. ఎందుకంటే వారికి డేటా కొనడం కష్టంగా ఉంటుంది. అదే భారతదేశం వంటి దేశంలో చౌకైన ఇంటర్నెట్ డిజిటల్ ఇండియాను ప్రోత్సహిస్తోంది.అత్యంత చౌకైన ఇంటర్నెట్ ఎక్కడ లభిస్తుందో తెలుసా.. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా

అత్యంత చౌకైన ఇంటర్నెట్ డేటా ఇజ్రాయెల్‌లో లభిస్తుంది. ఇక్కడ 1%+దీ% డేటా సగటు ధర 0.04 %ఖూ% డాలర్లు (సుమారు రూ.3.42). రెండవ అత్యంత చౌకైన డేటా కలిగిన దేశం ఇటలీ. ఇటలీలో 1 %+దీ% డేటా కేవలం రూ.9.91కి లభిస్తుంది.

# ఈడీ తరహాలో హైడ్రా




**హైదరాబాద్, మే 12, పెన్ పవర్:**హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారుమోగుతోంది. ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరించారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి. అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి. పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారుహైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి. హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన


ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారుహైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది.నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

## ఇదెక్కడి ఓవరాక్షనండి బాబూ..పబ్?ను దోచుకున్న దొంగ..డ్రోన్లు, బాంబు స్క్వాడ్?లతో పోలీసుల హల్?చల్




పావలా కోడికి..బారానా మసాలా అనే సామెత మీరు వినే ఉంటారు.. బెంగళూరులో జరిగిన ఓ చోరీ ఘటనకు ఇది సరిగ్గా సరిపోతుందటనుకుంది. ఓ పబ్ లో చొరబడిన దొంగ సీసీ కెమెరాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడు.. పబ్ సిబ్బంది పోలీసులకు ఫోన్ చేశారు..రోటీన్ పోలీసులు వచ్చారు. ఇక్కడివరకు బాగానే ఉంది.. ఆ తర్వాత పోలీసులు చేసిన హల్ చల్ చూస్తూ ఈ సామెత గుర్తొకొస్తుంది. వివరాల్లోకి వెళితే.. సోమవారం తెల్లవారు జామున (మే 12) బెంగళూరులోని జియోమెట్రిక్ పబ్ లో చొరబడిన దొంగ చోరీకి పాల్పడ్డాడు. పబ్ వెనకడోర్ నుంచి లోపలికి వచ్చిన దొంగ సీసీ కెమెరాలు పగలగొట్టి డ్రాలో ఉన్న రూ. 50వేల నగదు ఎత్తుకెళ్లాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న పిస్టల్?తో సిబ్బందిని బెదిరించి పరారయ్యాడు. పబ్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తనిఖీలతో హల్ చల్ చేశారు. స్థానిక గస్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. సుబ్రమణ్య నగర్ పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాంగణంలో తనిఖీలు చేశారు. తనిఖీలకు డ్రోన్లను మోహరించారు. ఏవైనా భద్రతా బెదిరింపులు ఉన్నాయా అనే కోణంలో సెర్చింగ్ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా స్క్వాడ్ ,బాంబు స్క్వాడ్‌ను పంపారు. ఇక పోలీసులు ఎంత గాలించినా దొంగ మాత్రం దొరకలేదు. క్యూఆర్ టీ టీం వచ్చి భవనం మొత్తం చెక్ చేసి పబ్ లో అనుమానితులు ఎవరూ లేరని తేల్చింది. ఇంకేముంది చేసేదేమీ లేక.. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో హడావుడి ముగిసింది.

## భారత్ దాడిలో పాక్ అణు కేంద్రం డ్యామేజ్..! సీక్రెట్ డేటా బయటకు..



తాజాగా ఇండియా పాక్ దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతున్న వేళ రెండు దేశాలు తమకు జరిగిన నష్టాల గురించి ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ తన మూడు ఎయిర్ బేసులపై ఇండియా దాడి చేసినట్లు ఒప్పుకుంది. ఇదే క్రమంలో ఒక యుద్ధ విమానానికి కూడా డ్యామేజీ జరిగినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఇంత కీలక సమయంలో ఈజిప్ట్ ఎయిర్ ఫోర్స్ విమానం పాకిస్థానులో దిగటం సంచలన అనుమానాలకు దారితీస్తోంది. వాస్తవానికి ఈజిప్టుకు చెందిన విమానం పాకిస్థానులో దిగినట్లు ఫ్లైట్ రాడార్ సమాచారం ప్రకారం వెల్లడైంది. అయితే పాకిస్థానులోని కీలక ఎయిర్ బేస్ సమీపంలోని అణు స్థావరాలకు డ్యామేజీ జరగటం వల్లనే ఇది వచ్చినట్లు పెద్ద చర్చ కొనసాగుతోంది. వాస్తవానికి 1986లో ఉక్రెయిన్ లో జరిగిన చెర్నోబిల్ ప్రమాద సమయంలో రేడియేషన్ తీవ్రతను తగ్గించేందుకు ఇసుక, బోరాన్, సీసం కలిపి ప్రభావిత ప్రాంతంలో చల్లటం జరిగింది. వాస్తవానికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ల భద్రతకు బోరాన్-10 కీలకమైనది. ఇది రియాక్టర్లను నిర్వహించటంలో కీలకంగా వినియోగిస్తారు. అలాగే ఎమర్జెన్సీ న్యూక్రియల్ రెస్పాన్స్ సమయాల్లో బోరాన్ చాలా కీలకమైనది. ప్రస్తుతం పాకిస్థాన్ లోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్ పై భారత్ దాడిచేసిన వేళ దానికి సమీపంలోని అణు కేంద్రాలు ప్రభావితం అయ్యి ఉంటాయని తెలుస్తోంది. వాస్తవానికి ఈ ఎయిర్ బేస్ పాకిస్తాన్ అణ్వాయుధాలను నిల్వ చేసే సదుపాయాలకు ఇది చాలా ముఖ్యమైనదిగా తెలుస్తోంది. భవిశా రెండు దేశాల మధ్య పరిస్థితులు అణు దాడుల దిశగా మారుతున్నాయని అమెరికా నిఘా వర్గాలకు వచ్చిన సమాచారం వల్లనే ట్రంప్ రెండు దేశాలను కాల్పుల విరమణకు ఒప్పించి ఉంటారనే చర్చ కూడా మరోపక్క కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అణు బాంబులను ఎప్పుడు ఉపయోగించాలని నిర్ణయించే చిన్న బృందంతో నేషనల్ కమాండ్ అథారిటీ సమావేశాన్ని ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఏర్పాటు చేశారని పాక్ మీడియా పేర్కొంది. అయితే అక్కడి రక్షణ మంత్రి మాత్రం అలాంటిదేమీ లేదంటూ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈజిప్టులోని నైలు డెల్టాలో బోరాన్ పుష్కలంగా ఉంది. అసలు పాకిస్థాన్ కి అత్యవసరంగా ఈజిప్టు నుంచి ప్రత్యేక విమానం రావటంపై చాలా మంది బోరాన్ సరఫరా జరిగిందనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అణు కేంద్రానికి డ్యామేజీ వల్లనే బోరాన్ తీసుకుని ఈజిప్ట్ విమానం పాక్ లోని కొండ జిల్లా ముర్రీలోని ఒక చిన్న విమానాశ్రయంలో దిగిందని తెలుస్తోంది.

## భారత్ కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

**ఇస్లామాబాద్, మే 12, పెన్ పవర్:** భారత్ %-% పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది.పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది.పాకిస్తాన్ శాంతి %-% కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది.ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఎ తెలిపింది.భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

# గందరగోళంలో టెస్ట్ భవిష్యత్: కోహ్లీ, రోహిత్ వారసులు ఎవరు..? అందరి కళ్ళు వారిద్దరిపైనే




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్ గందరగోళంలో పడింది. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ తో సిరీస్ కు ముందు రిటైర్మెంట్ ప్రకటించడం షాకింగ్ కు గురి చేసింది. కనీసం టెస్ట్ స్పెషలిస్ట్ పుజారా, రహానే అనుభవం లేకుండా పోయింది. వీరిద్దరినీ ఏడాది కాలంగా సెలక్టర్లు పట్టించుకోవడం మానేశారు. దీంతో భారత్ 15 ఏళ్ళ తర్వాత తొలిసారి పుజారా, రహానే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టెస్ట్ క్రికెట్ ఆడనుంది. దశాబ్ద కాలం పాటు భారత జట్టుకు నాలుగు స్తంభాలుగా నిలబడిన వీరు ఇప్పుడు భారత టెస్ట్ క్రికెట్ కు దూరమయ్యారు. పుజారా, రహానే రీప్లేస్ మెంట్ వెతికే లోపు రోహిత్, కోహ్లీ వీడ్కోలు చెప్పేశారు. దీంతో ఇప్పుడు వీరిద్దరి స్థానాలను భర్తీ చేసేదెవరనే ప్రశ్న ఎదురవుతుంది. ఓపెనర్ గా ఆడింది కొన్నేళ్లయినా టీమిండియా తరపున రోహిత్ బ్యాటింగ్ లో తన మార్క్ చూపించాడు. రెడ్ బాల్ క్రికెట్ లోనూ వేగంగా ఆడుతూ మంచి ఆరంభాలు ఇచ్చేవాడు. ఇప్పటివరకు రోహిత్‌శర్మ టెస్ట్ క్రికెట్ లో 67 టెస్టుల్లో 4,301 పరుగులు చేశాడు. వీటిలో 12 సెంచరీలు 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

మరోవైపు టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ లోటును పూడ్చడం అంత సామాన్యమైన విషయం కాదు. సచిన్ తర్వాత పదేళ్ల పాటు నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసి దిగ్గజం లేని లోటు మరిపించాడు. ఓవరాల్ గా విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్ ను ఒక్కసారి చూసుకుంటే.. 123 టెస్ట్ మ్యాచుల్లో 210 ఇన్నింగ్స్ ఆడాడు. 9230 పరుగులు చేశాడు. 31 హాఫ్ సెంచరీలు, 30 సెంచరీలు, ఏడు డబుల్ సెంచరీలు ఉన్నాయి.

**జైశ్వాల్, గిల్ పైనే అందరి ఆశలు:**
ప్రస్తుతం టీమిండియా జట్టులో ఉన్న యశస్వి జైశ్వాల్, శుభమాన్ గిల్ టెస్ట్ భారాన్ని మోయాల్సి ఉంది. వీరిద్దరికీ ఇంకా చాలా భవిష్యత్ ఉంది. ఇప్పటికే ఓపెనర్ గా జైశ్వాల్ తనను తాను నిరూపించుకున్నాడు. టెస్ట్ క్రికెట్ లో దిగ్గజాల రికార్డ్స్ ను బద్దలు కొట్టి సుదీర్ఘ ఫార్మాట్ లో దూసుకెళ్తున్నాడు. 23 ఏళ్ళ జైశ్వాల్ 19 టెస్టుల్లోనే 52 యావరేజ్ తో 1798 పరుగులు చేశాడు. దీంతో ఈ ముంబై యువ క్రికెటర్ పై భారత క్రికెట్ చాలానే అసలు పెట్టుకుంది.

టీమిండియా ఫ్యూచర్ స్టార్ గా.. కోహ్లీ వారసుడిగా శుభమాన్ గిల్ ఇప్పటికే పేరు తెచ్చుకున్నాడు. కోహ్లీ తర్వాత ఆ బాధ్యతలు గిల్ స్వీకరించాల్సి ఉంది. ఇప్పటికే వన్డే ఫార్మాట్ లో తనదైన మార్క్ చూపించిన ఈ పంజాబీ కుర్రాడు.. టెస్ట్ క్రికెట్ లో కాస్త తడబడుతున్నాడు. కోహ్లీ లేకపోవడంతో ఇంగ్లాండ్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కు కోహ్లీ ఆడుతున్న నాలుగో స్థానంలో గిల్ బరిలోకి దిగడం గ్యారంటీగా మారింది. 25 ఏళ్ళ గిల్ కు టెస్ట్ క్రికెట్ బాధ్యతలు అప్పజెప్పనున్నట్టు సమాచారం. ఓ వైపు కెప్టెన్ గా.. మరోవైపు బ్యాటర్ గా గిల్ చాలా పెద్ద బాధ్యతనే మోయాల్సి ఉంది.

# ఇంకెన్ని ట్విస్టులు ఇస్తారో: భారత క్రికెట్‌లో ఏం జరుగుతోంది.. టెస్ట్ కెప్టెన్సీ వద్దనుకున్న బుమ్రా




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ లో రోజుకొక ట్విస్ట్ చోటు చేసుకుంటుంది. మొదట రోహిత్ శర్మ తన టెస్ట్ క్రికెట్ రిటైర్మెంట్ తో షాక్ కు గురి చేయగా.. నేడు విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు వీడ్కోలు తెలుపుతూ ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. దీంతో భారత టెస్ట్ జట్టు భవిష్యత్ గందగోళంగా మారింది. రోహిత్ శర్మ గుడ్ బై చెప్పడంతో హిట్ మ్యాన్ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీలో ముందు వరుసలో ఉంటాడు. రోహిత్ టెస్ట్ కెప్టెన్ గా ఉన్నప్పుడు వైస్ కెప్టెన్ గా బుమ్రా భారత జట్టును నడిపించాడు. ఇటీవలే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టుకు సంచలన విజయాన్ని అందించాడు. రోహిత్ స్థానంలో భారత కెప్టెన్ కు బెస్ట్ ఎంపిక జస్ప్రీత్ బుమ్రా అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే బుమ్రా టెస్ట్ కెప్టెన్సీని తిరస్కరించి సెలక్టర్లకు, బీసీసీఐకి బిగ్ షాక్ ఇచ్చినట్టు సమాచారం. కెప్టెన్‌గా వ్యవహరించడానికి ఆసక్తి లేకపోవడంతో అతను రేసు నుండి వైదొలిగాడు. అతని గాయం సమస్యలు.. పనిభారం కారణంగా ఇంగ్లాండ్‌తో జరిగే సిరీస్‌లోని ఐదు టెస్టులూ పూర్తిగా ఆడటానికి ఈ స్టార్ పేసర్ ఆసక్తిగా లేడట. ఫిట్‌నెస్ సమస్యల కారణంగా పూర్తి సిరీస్‌లకు అతను అందుబాటులో ఉండటం సందేహాస్పదం కావడమే ఇందుకు కారణం అవుతోంది. తనను ఫుల్ టైమ్ కెప్టెన్‌గా పరిగణించకపోవడానికి కూడా ఇదే అడ్డంకిగా మారుతోంది. బుమ్రా కెప్టెన్ కాకపోతే అతనికి వైస్ -కెప్టెన్సీ ఇవ్వడంలో అర్థం లేదని బోర్డు వర్గాలు చెబుతున్నాయి. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు టీమిండియాకు కెప్టెన్సీ చేశాడు. పెర్త్‌లో సంచలన విజయాన్ని అందుకోగా సిడ్నీలో భారత్ ఓడిపోయింది. అంతకముందు 2022లో ఇంగ్లాండ్‌తో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా కెప్టెన్సీ చేసిన మ్యాచ్ లో టీమిండియా ఓడిపోయింది.

హిట్‌మ్యాన్ వారసుడిగా శుభ్‌మన్ గిల్ టెస్టు ఫార్మాట్‌లో కొత్త కెప్టెన్‌గా ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ అప్పగించాలని బీసీసీఐ, టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. 25 ఏండ్ల గిల్ ఇప్పటికే వన్డేల్లో వైస్ కెప్టెన్‌గా సేవలందిస్తున్నాడు. ఇంగ్లండ్ టూర్ కోసం ఇండియా టీమ్‌ను ఈ నెల మూడో వారంలో ప్రకటించనున్నారు. వచ్చే వారంలో ఇండియా%-%ఎ టీమ్‌ను ప్రకటించే చాన్సుంది. డొమెస్టిక్ క్రికెట్, ఐపీఎల్‌లో అదరగొడుతున్న తమిళనాడు లెఫ్టార్మ్ బ్యాటర్ సాయి సుదర్శన్ ఇంగ్లండ్ టూర్‌కు ఎంపికవడం ఖాయమే అనిపిస్తోంది.

# బ్యాటర్‌గా అదుర్స్.. కెప్టెన్‌గా టాప్: కోహ్లీ టెస్ట్ కెరీర్ రికార్డ్స్, హైలెట్స్ ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్ కు విరాట్ కోహ్లీ సోమవారం (మే 12) రిటైర్మెంట్ ప్రకటించాడు. 2011లో మొదలైన కోహ్లీ ప్రయాణం 2025లో ముగిసింది. ఇకపై కింగ్ టెస్టుల్లో కనిపించడనే ఊహ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. 14 ఏళ్ళ టెస్ట్ క్రికెట్ లో కోహ్లీ కేవలం బ్యాటర్ గానే కాదు కెప్టెన్ గా తన మార్క్ చూపించాడు. చివరి నాలుగు సంవత్సరాలు పక్కనపెడితే కోహ్లీ టెస్ట్ ప్రయాణం అద్భుతంగా సాగింది. ప్రారంభంలో అందరిలాగే తడబడినా ఆ తర్వాత పుంజుకొని టెస్ట్ ఫార్మాట్ లో తన సత్తా చూపించాడు. కోహ్లీ టెస్ట్ కెరీర్ లో హైలెట్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**2011లో టెస్ట్ అరంగేట్రం:**
రాహుల్ ద్రవిడ్ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో మిడిల్ ఆర్డర్ లో కోహ్లీకి తొలిసారి అవకాశం దక్కింది. జూన్ 2011లో కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై కోహ్లీ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అప్పటివరకు వన్డేల్లో అద్భుతంగా రాణించిన కోహ్లీ.. టెస్టుల్లో మాత్రం ప్రారంభంలో కాస్త తడబడ్డాడు. ఆస్ట్రేలియా టూర్ లో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో టెస్టుల్లో కోహ్లీ ఆడలేడనే విమర్శలు వచ్చాయి. అయితే ఈ సిరీస్ లో జరిగిన చివరి టెస్టులో కోహ్లీ సెంచరీ చేసి సత్తా చాటాడు. 2013 లో సౌతాఫ్రికాలో సెంచరీ.. 2014లో న్యూజిలాండ్ లో సెంచరీ చేసి విదేశాల్లో తాను అడగలనని నిరూపించాడు.

**2014-2018 కోహ్లీ టెస్ట్ కెరీర్ లో అత్యున్నత దశ:**
2014 లో ధోనీ నుంచి టెస్ట్ కెప్టెన్సీ చేపట్టిన కోహ్లీ బ్యాటింగ్ లో చెలరేగి ఆడాడు. 2014-15 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా టూర్ లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. నాలుగు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో ఏకంగా దాదాపు 700 పరుగులు చేసి సంచలనంగా మారాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలు బాదడం విశేషం. అడిలైడ్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్ ల్లో సెంచరీలు చేసి కంగారులనే ఆశ్చర్య పరిచాడు.

2015, 206 లో స్వదేశంలో కోహ్లీ పరుగుల వరద పారించాడు. సెంచరీలు డబుల్ సెంచరీలుగా మలిచాడు. వెస్టిండీస్ పై కెరీర్ లో తొలి డబుల్ సెంచరీ మార్క్ అందుకున్న విరాట్.. ఆ తర్వాత రెండేళ్లలో 7 డబుల్ సెంచరీలు చేసి ఔరా అనిపించాడు. 2018 లో ఇండియా ఇంగ్లాండ్ టూర్ కు వెళ్ళినప్పుడు కోహ్లీ తన విశ్వ రూపాన్ని చూపించాడు. 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో 593 పరుగులు చేసి ఈ సిరీస్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. 2016- 2019 మధ్య కోహ్లీ కెరీర్ పీక్స్ లో ఉంది. ఈ మూడేళ్ళలో 43 మ్యాచ్‌ల్లో 66.79 సగటుతో 4,208 పరుగులు సాధించాడు. 69 ఇన్నింగ్స్‌ల్లోనే 16 సెంచరీలు.. 10 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

**భారత బెస్ట్ టెస్ట్ కెప్టెన్:**
టీమిండియా బెస్ట్ కెప్టెన్ విరాట్ కోహ్లీ అనడంలో ఎలాంటి సందేహం లేదు. 68 టెస్టుల్లో టీమిండియాకు 40 మ్యాచ్ ల్లో విజయాన్ని అందించాడు. విరాట్ విజయాలు శాతం దాదాపు 60 ఉండడం విశేషం. 2019లో ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి భారత క్రికెట్ జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాడు. సౌతాఫ్రికా గడ్డపై విజయం.. ఇంగ్లాండ్ లో విజయాలు విరాట్ కోహ్లీ ద్వారానే వచ్చాయి. అంతేకాదు 2021లో న్యూజిలాండ్ పై భారత్ ను టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కోహ్లీ నాయకత్వంలోనే ఆడింది.

**2020 నుంచి క్షీణించిన కోహ్లీ దశ:**
టెస్ట్ కెరీర్ లో విరాట్ కోహ్లీ గత నాలుగేళ్లుగా స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోతున్నాడు. ముఖ్యంగా స్వదేశంలో స్పిన్ ధాటికి కుదేలవుతున్నాడు. ఇక విదేశాల్లో ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ వద్ద పడిన బంతులకు ప్రతిసారి దొరికిపోతున్నాడు. చివరి నాలుగేళ్లలో కోహ్లీ 39 టెస్టుల్లో 30.72 సగటుతో 2,028 పరుగులు మాత్రమే చేశాడు. 69 ఇన్నింగ్స్‌లలో కేవలం మూడు సెంచరీలు.. తొమ్మిది అర్ధ సెంచరీలు మాత్రమే ఉన్నాయి. పేలవ ఫామ్ తో తన టెస్ట్ యావరేజ్ 54 నుంచి 47 కి పడిపోయింది. 2023లో కోహ్లీ ఫామ్ స్వల్పంగా పుంజుకుంది. ఈ ఏడాది ఎనిమిది టెస్టుల్లో 55.91 సగటుతో 671 పరుగులు చేశాడు. 12 ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు.. రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఓవరాల్ గా విరాట్ కోహ్లీ టెస్ట్ కెరీర్ ను ఒక్కసారి చూసుకుంటే.. 123 టెస్ట్ మ్యాచుల్లో 210 ఇన్నింగ్స్ ఆడాడు. 9230 పరుగులు చేశాడు. 31 హాఫ్ సెంచరీలు, 30 సెంచరీలు, ఏడు డబుల్ సెంచరీలతో కోహ్లీ టెస్ట్ ఫార్మాట్ క్రికెట్ అభిమానులకు మర్చిపోలేని అనుభూతులను మిగిల్చింది.



మాటల కంటే బిగ్గరగా మాట్లాడే పూజా హెగ్డే స్టైల్

# చరణ్-జాన్వీ ఒకేసారి రంగంలోకి!

మెగా పవర్ రామ్ చరణ్, జాన్వీకపూర్ జంటగా బుచ్చిబాబు దర్శకత్వంలో %-%పెద్ది%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి మొన్నటి వరకూ నిర్విరామంగా షూటింగ్ జరిగింది. చరణ్...జాన్వీ సహా ప్రధాన పాత్రధారులపై కీలక షెడ్యూల్స్ పూర్తి చేసారు. జాన్వీ పార్ట్ కొంత వరకూ పూర్తవ్వడంతో అమ్మడు కొన్ని రోజులుగా ముంబైలోనే ఉంటుంది. ప్రస్తుతం షూటింగ్ కి బ్రేక్ పడింది. రామ్ చరణ్ లండన్ టూర్ లో ఉన్నాడు. అక్కడ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో చరణ్ మైనపు విగ్రహాన్ని ఆవిష్కరణ నేపథ్యంలోనే లండన్ వెళ్లాల్సి వచ్చింది. ఈ కార్యక్రమం అనంతరం ప్రతిష్టాత్మక రాయల్ ఆల్బర్ట్ హాల్‌లో స్పెషల్ లైవ్ కాన్సర్ట్ లో జాయిన్ అవుతాడు. చరణ్ తో పాటు %-%ఆర్ ఆర్ ఆర్%-% బృందం కూడా ఈవెంట్ లో పాల్గొంటుంది. ఎన్టీఆర్... రాజమౌళి కూడా ఇప్పటికే లండన్ చేరుకున్నారు. ఈవెంట్ అనంతరం చరణ్ నేరుగా హైదరా బాద్ కు చేరుకుంటాడు. దీనిలో భాగంగా బుచ్చిబాబు తదుపరి షెడ్యూల్ కి రెడీ అవుతున్నాడు. ఈనెల 15 నుంచి తిరిగి షూటింగ్ ప్రారంభమవుతుంది. కొత్త షెడ్యూల్ మళ్లీ చరణ్-జాన్వీ తోనే మొదలవుతుందని సమాచారం. ఇద్దరి కాంబినేషన్ లో మరికొన్ని సన్నివేశాల చిత్రీకరించనున్నారు. దీంతో జాన్వీ పార్ట్ ముగింపు దశకు చేరు కుంటుందని సమాచారం. టాకీ పార్ట్ అనంతరం మళ్లీ జాన్వీ చరణ్ కాంబినేషన్ లో వచ్చే పాటలకు సంబంధించి షూట్ లో పాల్గొనాల్సి ఉంటుంది. ఇప్పటికే సంగీత దర్శకుడు పాటలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పాటల షూట్ పూర్తయితే జాన్వీ హైదరా బాద్ నుంచి మూవ్ అవుతుంది. %-%పెద్ది%-% చిత్రీకరణలో భాగంగా షూటింగ్ మొదలైన నాటి నుంచి ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉంటుంది. అవసరం మేర ముంబై వెళ్లొస్తోన్న సంగతి తెలిసిందే.





అందరి దృష్టి సోఫీ చౌదరిపైనే

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com